# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 8

బుధవారం, మే 7, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## సీఎం రేవంత్‌కు అధిష్ఠానం పిలుపు

**భట్టి, ఉత్తమ్, మహేశ్‌లతో కలిసి నేడు ఢిల్లీకి పయనం**

**మంత్రివర్గ విస్తరణ కోసమంటూ ఊహాగానాలు**

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహా ముఖ్య నేతలను బుధవారం ఢిల్లీకి రావాలంటూ కాంగ్రెస్ అధిష్ఠానం ఆహ్వానించినట్లు తెలిసింది. ఈ మేరకు సీఎం రేవంత్... ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌తో కలిసి బుధవారం ఢిల్లీకి వెళ్లనున్నట్లు సమాచారం. అధిష్ఠానం నుంచి అకస్మాత్తుగా వచ్చిన పిలుపుకావడంతో... చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న మంత్రివర్గ విస్తరణపై నిర్ణయం తీసుకునే అవకాశముందని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి. మంత్రివర్గ విస్తరణపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ, పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ కలిసి రాష్ట్ర నేతలతో గతంలో పలుదఫాలుగా చర్చించారు. రెండు నెలల క్రితం చివరిసారిగా అందరి అభిప్రాయాలు తీసుకొని, నిర్ణయాన్ని తెలియజేస్తామని చెప్పినా... తర్వాత ఎలాంటి సమాచారం రాలేదు.

# పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలపై భారత్ మెరుపుదాడులు





## భారత్ మెరుపుదాడిలో.. 80 మంది ఉగ్రవాదుల హతం..?

భారత దళాలు చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ఎఫెక్ట్.. చీకటి పొరలు చీల్చుకొని సూర్యుడు పొద్దుపొడిచే కొద్దీ మెల్లగా బాహ్య ప్రపంచానికి తెలుస్తోంది. ఇప్పటివరకు అక్కడ 80 మంది వరకు ఉగ్రవాదులు మృతి చెందినట్లు వార్తలొస్తున్నాయి. బవహల్పూర్(జైషే మహమ్మద్), మురిద్కే (లష్కరే తొయిబా) క్యాంపుల్లోనే అత్యధిక మంది ఉగ్రవాదులు చనిపోయినట్లు తెలుస్తోంది.

ఈ రెండు చోట్లా ఒక్కో క్యాంపులో 25-30 మంది మృతులు ఉన్నట్లు తెలుస్తోంది. వీటిల్లో మర్కజ్ తొయిబా మదర్సా అత్యంత కీలకమైంది. దీనిని లష్కరే తొయిబా ప్రధాన కార్యాలయంగా వాడుతుంటారు. ఇక బవహల్పూర్‌లోని ఉస్మాన్ ఓ అలి క్యాంప్ జైషే ఉగ్రవాద సంస్థకు అత్యంత కీలకమైంది. ఇది 18 ఎకరాల్లో విస్తరించి ఉంది. వాస్తవానికి దీనిని 2019లోనే భారత్ లక్ష్యంగా చేసుకోవాలనుకుంది.. కానీ, నాడు చివర్లో వదిలేసింది. ఈసారి మాత్రం దానిని నేలమట్టం చేసింది.

ఇప్పటివరకు తొమ్మిది స్థావరాల్లో 80 మంది వరకు మరణించినట్లు వార్తలొస్తున్నాయి. భారత ఇంటెలిజెన్స్ వర్గాలు పాక్‌కు జరిగిన నష్టాన్ని జాగ్రత్తగా అంచనా వేస్తోంది.

పహల్గాం దాడికి బాధ్యులను జవాబుదారీగా ఉంచేందుకు కట్టుబడి ఉన్నామని భారత్ వెల్లడించింది. దాడులకు సంబంధించి పూర్తి వివరాలను త్వరలో వెల్లడిస్తామని రక్షణశాఖ ప్రకటించింది. భారత ప్రభుత్వం ప్రకటన అనంతరం ఇండియన్ ఆర్మీ స్పందించింది. 'న్యాయం జరిగింది' అని ఎక్స్‌లో పోస్టు చేసింది. మెరుపు దాడులకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అయితే దాడులు చేపట్టిన ప్రాంతాలకు సంబంధించిన వివరాలను భారత్ సైన్యం ఇంకా వెల్లడించలేదు. మరోవైపు భారత్‌లోని శ్రీనగర్, జమ్ము, అమృత్‌సర్, ధర్మశాల, లేహ్ విమానాశ్రయాలను భారత్ మూసివేసినట్లు సమాచారం.

మరోవైపు సరిహద్దులోని పూంఛ్, రాజౌరి సెక్టార్లలో పాక్ సైన్యం కాల్పులు ప్రారంభించింది. దీంతో భారత్ సైతం గట్టిగా తిప్పికొడుతోంది. ఎల్‌వోసీ వెంట ఇరు దేశాల సైనికుల కాల్పులతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దాడులు జరిగిన ప్రాంతాల్లో మురిద్కే టెర్రరిస్టు గ్రూప్ లష్కరే తొయిబాకు హెడ్ క్వార్టర్స్‌గా ఉంది. ఇక పంజాబ్ ప్రావిన్స్‌లోని బహవల్పూర్‌లో మసూద్ అజార్ నేతృత్వంలోని జైష్ -ఎ- మహ్మద్ స్థావరం ఉంది.

**అప్రమత్తమైన డిఫెన్స్ వ్యవస్థలు**

భారత్ దాడులతో పాక్ అప్రమత్తమైంది. లాహోర్, సియాల్‌కోట్ ఎయిర్‌పోర్ట్‌లను 48 గంటల పాటు మూసివేసింది. భారత్ ప్రతీకార దాడుల చేపట్టిన అనంతరం భారత భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ అమెరికా భద్రతా సలహాదారు మార్కో రూబియోతో మాట్లాడారు. దాడుల సమాచారాన్ని ఆయనకు వివరించారు. దాడుల అనంతరం భారత ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు అప్రమత్తమయ్యాయి. పాక్ నుంచి ఎలాంటి

- మిగతా 2వ పేజీలో

# గాలికి ఏడేళ్ల జైలు

**గనుల అక్రమ తవ్వకాల కేసులో జనార్దనరెడ్డికి శిక్ష**

**శ్రీనివాసరెడ్డి, రాజగోపాల్, మెఫజ్ అలీఖాన్‌లకూ..**

**గతంలో జైలులో ఉన్న కాలం శిక్షలో మినహాయింపు**

**నిర్దోషులుగా మాజీమంత్రి సబితారెడ్డి, కృపానందం**

**ఓఎంసీ కేసులో తీర్పు వెలువరించిన సీబీఐ కోర్టు**



హైదరాబాద్: ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో ఎట్టకేలకు నిందితులకు శిక్ష పడింది. పదిహేనేళ్ల పాటు సుదీర్ఘంగా సాగిన ఈ కేసులో న్యాయమూర్తి టి.రఘురాం మంగళవారం తీర్పు వెలువరించారు. ప్రధాన నిందితులైన బి.వి.శ్రీనివాసరెడ్డి, గాలి జనార్దనరెడ్డి, వి.డి.రాజగోపాల్, మెఫజ్ అలీఖాన్‌లకు ఒక్కొక్కరికి ఏడేళ్ల జైలు శిక్ష, రూ.20 వేల చొప్పున జరిమానా విధించారు. ప్రభుత్వ ఉద్యోగి అయిన రాజగోపాల్‌కు అదనంగా 4 ఏళ్ల జైలు శిక్ష, రూ.2 వేల జరిమానా విధించారు. నిందితులు జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా ఆరు నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాలని పేర్కొన్నారు. ఓబుళాపురం మైనింగ్ కార్పొరేషన్‌కు రూ.2 లక్షల జరిమానా విధించారు. వేర్వేరు సెక్షన్ల కింద వేర్వేరుగా ఏడేళ్లు శిక్షలు పడినప్పటికీ ఏకకాలంలో అనుభవించాలని న్యాయమూర్తి తీర్పులో పేర్కొన్నారు. ఇప్పటికే జైలులో అనుభవించిన శిక్షను మినహాయింపునిచ్చారు.

2009లో ఓఎంసీ అక్రమ మైనింగ్‌పై దర్యాప్తు కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి విజ్ఞప్తి చేయగా, కేంద్రం అనుమతించింది. సీబీఐ ఎఫ్ఐఆర్‌ను సవాలు చేస్తూ హైకోర్టు నుంచి సుప్రీం కోర్టు దాకా పలు పిటిషన్‌లు దాఖలు కాగా చివరికి సుప్రీం కోర్టు ఆదేశాలతో సీబీఐ దర్యాప్తు ప్రారంభించింది. 2011లో మొదటి అభియోగ పత్రం దాఖలు చేయగా, అనంతరం ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మిని నిందితురాలిగా, గాలి జనార్దనరెడ్డి వ్యక్తిగత సహాయకుడు మెఫజ్ అలీఖాన్‌ను, నాటి మంత్రి సబితా ఇంద్రారెడ్డిని నిందితులుగా చేర్చుతూ అనుబంధ అభియోగ

- మిగతా 2వ పేజీలో

# తెలంగాణలో ఆర్టీసీ సమ్మె వాయిదా

హైదరాబాద్, మే6, (వాయిస్ టుడే) : తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులు సమ్మె విరమించారు. ప్రభుత్వ ప్రతినిధులతో జరిపిన చర్చలతో వారు సంతృప్తి చెందారు. సమ్మె యోచన విరమించుకుంటున్నట్లుగా ప్రకటించారు. ఇతర ఉద్యోగులు కూడా ప్రభుత్వంపై సమరమేనని ప్రకటించడంతో వారితో చర్చలు జరిపేందుకు ముగ్గురు ఐఏఎస్ అధికారులతో ఓ కమిటీని నిమించారు.ఆర్టీసీ ఉద్యోగులు ఏడో తేదీ నుంచి అంటే బుధవారం నుచి సమ్మెకు వెళ్లాలన అనుకున్నారు. తేదీ దగ్గర పడటంతో ప్రభుత్వం వారి డిమాండ్లకు ఏ మాత్రం సానుకూలంగా వ్యవహరించకపోగా కఠినంగా వ్యవహరించింది. ఆర్టీసీ ఇప్పుడిప్పుడే కోలుకుంటోని సమ్మెకు వెళ్తే సంస్థ మనుగడుకు ప్రమాదం ఏర్పడుతుందన్నారు.

అదే సమయంలో ఆర్టీసీ యాజమాన్యం కార్మికులకు లేఖ రాసింది. ఆర్టీసీఉద్యోగుల సంక్షేమం విషయంలో ఏ మాత్రం రాజీపడబోదని హామీ ఇచ్చింది. సమ్మె పేరుతో ఉద్యోగులను బెదిరిస్తే కఠిన చర్యలు ఉంటాయని యాజమాన్యంలేఖను విడుదల చేసింది. ఈ మేరకు తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు యాజమాన్యం బహిరంగ లేఖ రాసింది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఆర్థిక పరిస్థితిపై చేసిన వ్యాఖ్యలు ఆర్టీసీ కార్మికులను ఆలోచింప చేశాయి. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆర్థికపరమైన డిమాండ్లు నెరవేర్చే అవకాశం లేదని క్లారిటీ రావడంతో వారు సమ్మె ప్రతిపాదన విరమించుకున్నట్లుగా తెలుస్తోంది. మరో వైపు ఇతర ఉద్యోగులు కూడా పోరు బాట పట్టాలని డిసైడయ్యారు. దీంతో వారితో చర్చల కోసం ముగ్గురు అధికారులతో కమిటీని నియమించారు. నవీన్ మిట్టల్, లోకేష్ కుమార్, కృష్ణభాస్కర్ లు ఈ కమిటీలో ఉంటారు. వీరు ఉద్యోగ సంఘం నేతలతో చర్చలు




జరుపుతారు.

వారి డిమాండ్లు ఏమిటో తెలుసుకుని ప్రభుత్వం ముందు ఉంచుతారు. డిమాండ్లు నెరవేర్చకపోతే సమ్మెకు వెళ్తామంటున్న ఉద్యోగా సంఘాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. ఉద్యోగ సంఘాల నేతలు ఇక సమరమే అంటున్నారని.. ఇదేదో మనోళ్లేనా, ఇంకెవరైనా అన్నారా అని అనుకున్నానని అన్నారు. హైదరాబాద్‌లో ఓ కార్యక్రమంలో ప్రసంగించిన ఆయన ఉద్యోగ సంఘాల నేతలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వంపై సమరం చేస్తామని ఉద్యోగ సంఘాల నేతలు అంటున్నారని.. . ప్రభుత్వంలో పని చేసే ఉద్యోగులు మూడున్నర లక్షల మంది.. మీరు ప్రకటించిన సమరం 97 శాతం ప్రజల మీదనా అని ప్రశ్నించారు. జీతాలు రానప్పుడు కనీసం నోరు విప్పారా?.. ఇప్పుడు జీతాలు రావడం లేదని ఉద్యోగులు అడగకుండానే వేశాం కదా అని ప్రశ్నించారు. గతంలో బెనిఫిట్స్ ఇవ్వకుండా ఉండేందుకు రిటైర్‌మెంట్ ఏజ్ పెంచారు.. మీరు దాచుకున్న సొమ్ము, బెనిఫిట్స్ రూ.9 వేల కోట్లు పెండింగ్ పెట్టారు.. ప్రజలు కష్టాల్లో ఉంటే సహకరించాల్సిన ఉద్యోగ సంఘాలు సమరం అంటున్నాయి.. మీకు జీతాలు ఇస్తున్న ప్రజలే మాకు ఉద్యోగాలు ఇచ్చారు.. సమస్య ఉంటే చర్చకు రండి, చర్చిద్దాం.. ప్రజల మీద యుద్ధం చేసిన వాళ్లు ఎవరూ బాగుపడలేదు.. ప్రజల మీద యుద్ధం చేస్తారా?.. రాజకీయ నాయకుల చేతిలో పావులుగా మారకండి, ప్రజల గుండెల్లో చురకత్తులు పొడవకండి అని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు.

# కాంగ్రెస్ ఖేల్ ఖతం... దుకాణ్ బంద్

**సీఎం వ్యాఖ్యలే నిదర్శనం**

**ఇగ రైతుల హామీలన్నీ గాలికొదిలేసినట్లే**

**వృద్ధులకు రూ.4 వేల ఫించన్ ఇగ ఇయ్యరు**

**మహిళలకు నెలనెలా రూ.2500లు, తులం బంగారం ఒట్టిమాటేనని తేలింది**

**నిరుద్యోగులకు రూ.4 వేల భృతి ఇగ రాదు**

**విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా కార్డు ఇగ ఇయ్యరని తేల్చేశారు**

**మోసాల కాంగ్రెస్ ను వదిలిపెట్టబోం**

**రేపటి నుండి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులను నిలదీస్తాం**

**"సంవిధాన్" చేత పట్టి రాహుల్ గాంధీ ఇచ్చిన హామీలేమైనయ్**

**రాహుల్ సమాధానం చెప్పి తీరాల్సిందే...**

**రాజీవ్ రహదారిపై కాంగ్రెస్ వన్నీ ఝూటా మాటలే...**

**సీఎం వ్యాఖ్యలపై మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు స్పందించాల్సిందే**

**ఎల్లారెడ్డిపేటలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**



రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని, పైసా అప్పు కూడా పుట్టడం లేదని, ఢిల్లీకి పోతే చెప్పులెత్తుకుపోతారేమనని దొంగలాగా చూస్తూ అపాయిట్ మెంట్ కూడా ఇవ్వడం లేదంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను ఇగ అమలు చేయలేనని సీఎం తేల్చేశారు. ఇక వృద్ధులకు రూ.4 వేల ఫించన్ ఇగ ఇయ్యరు. మహిళలకు నెలనెలా రూ.2500లు, తులం బంగారం ఒట్టిమాటేనని తేలింది. నిరుద్యోగులకు రూ.4 వేల భృతి ఇయ్యనట్లే. విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా కార్డు ఇయ్యరని తేల్చేసినట్లే. రైతులకిచ్చిన హామీలను గాలికొదిలేసినట్లే"అని వ్యాఖ్యానించారు.

ఇగ తెలంగాణలో కాంగ్రెస్ ఖేల్ ఖతం... దుకాణం బంద్ అయినట్లేనని అన్నారు. సంవిధాన్ పుస్తకం పట్టుకుని తెలంగాణ ప్రజలకిచ్చిన హామీలన్నీ అమలు చేస్తానని గతంలో హామీ ఇచ్చిన రాహుల్ గాంధీ ఇప్పుడెం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. సీఎం వ్యాఖ్యలపై మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేల్లో భయం పట్టుకుందన్నారు. ఇచ్చిన మాట తప్పి చేతులెత్తేసిన కాంగ్రెస్ ను వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ప్రజలతో కలిసి రేపటి నుండి మంత్రులు, ఎమ్మెల్యేలను అడ్డుకుని తీరుతామని చెప్పారు.

ఈరోజు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డి పేట మండల కేంద్రానికి విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ స్థానిక ప్రెస్ క్లబ్ ను సందర్శించారు. స్థానిక విలేకరులతో కొద్దిసేపు ముచ్చటించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ సీఎం వ్యాఖ్యలపై నిప్పులు చెరిగారు. ఏమన్నారంటే.....

తెలంగాణ రాష్ట్రమనే కుటుంబానికి పెద్దగా ఉండాల్సిన

- మిగతా 2వ పేజీలో

## రేవంత్.. పరిపాలన చేతకాకపోతే తప్పుకోండి

**తెలంగాణ ప్రతిష్ఠ దెబ్బతినేలా మాట్లాడితే సహించం**

**సీఎంపై కేటీఆర్ మండిపాటు**



హైదరాబాద్: "ఇచ్చిన హామీలు అమలు చేసేందుకు పైసల్లేవ్ కానీ.. అందాల పోటీల నిర్వహణకు డబ్బులున్నాయా? పరిపాలన చేతకాక పోతే తప్పుకోండి సీఎం పదవికి రాజీనా మా చేయండి. అంతేకానీ తెలంగాణ ప్రతిష్ఠను దెబ్బతీసేలా మాట్లాడితే సహించం. భారాస పార్టీని, మమ్మల్ని తిట్టినా భరించాం. కేసీఆర్‌ను దూషిస్తే చూస్తూ ఊరుకోం" అని సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. 'అణాపైసా అప్పు పుట్టడంలేదంటూ సీఎం చేసిన వ్యాఖ్యలపై' తెలంగాణ భవన్‌లో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో ప్రతిస్పందించారు. ఓవైపు రాష్ట్రం దివాలా తీసిందని మాట్లాడుతూనే.. మరోవైపు తెలంగాణ రైజింగ్ అంటున్నారని విమర్శించారు. "సీఎం మాటలు రాష్ట్ర భవిష్యత్తుకు శాపం పెట్టినట్లున్నాయి. ఢిల్లీ పార్టీలను నమ్మొద్దని ప్రజలకు కేసీఆర్ చిలుకకు చెప్పినట్లు చెప్పారు. ఎన్నికలప్పుడు కేసీఆర్ చెప్పిన మాటలు నేడు అక్షరసత్యాలయ్యాయి. అధికారం కోసం ఎన్నికలప్పుడు రేవంత్‌రెడ్డి అడ్డగోలుగా హామీలిచ్చారు. వాటిని అమలు చేయకుండా ఇప్పుడు తప్పించుకునేందుకు ప్రయత్నిస్తున్నారు.




# మాకు న్యాయం జరిగింది

## పహల్గాం బాధిత కుటుంబసభ్యులు

మంగళవారం అర్ధరాత్రి దాటాక పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలపై భారత ఆర్మీ దాడులు ప్రారంభించింది. గతనెల 22న పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది పౌరులు మృతి చెందిన విషయం తెలిసిందే. అందుకు ప్రతీకారంగా భారత ఆర్మీ 'ఆపరేషన్ సిందూర్' పేరిట మెరుపుదాడులకు దిగింది. దీనిపై ప్రపంచవ్యాప్తంగా ప్రముఖులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఇదే సమయంలో పహల్గాం బాధిత కుటుంబ సభ్యులు కూడా స్పందించారు. ఈసందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ దాడులతో తమకు న్యాయం జరిగిందన్నారు. భారత ఆర్మీకి తమ పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టంచేశారు. జమ్మూకశ్మీర్‌లోని స్థానికులూ భారత ఆర్మీకి జిందాబాద్‌లు కొడుతూ 'భారత మాతాకీ జై" అంటూ నినదించారు.

" మేం ఇంతటి బాధలోనూ ఆనందపడుతున్నాం. ప్రధాని మోదీ తప్పకుండా ప్రతీకారం తీర్చుకుంటారు. ఈ ఆపరేషన్‌కు పెట్టిన పేరే అందుకు నిదర్శనం. మా కన్నీళ్లు ఆగలేదు. ఉగ్రవాదుల వల్ల సోదరీమణులు తమ సిందూరం కోల్పోయినందున వారికి గుర్తుగా ఈ దాడులకు నామకరణం చేశారు. తొమ్మిది స్థానాల్లో వారిపై భారత ఆర్మీ ఎదురుదాడికి దిగింది. ఇది నిజంగా భిన్నమైన అనుభూతి. ఆనందంతో కూడిన కన్నీళ్లు ఆగవు" **– సంతోష్ జగ్‌దలే కుమార్తె అశ్విరి**

"మన కుమార్తెల సిందూరం తుడిచిపెట్టిన ఉగ్రవాదులకు ఇదే సరైన సమాధానం. ఈ ఆపరేషన్ పేరు వినగానే నా కళ్లల్లో నీళ్లు తిరిగాయి. ఈసందర్భంగా ప్రభుత్వానికి నా హృదయపూర్వక ధన్యవాదాలు చెబుతున్నా"

**– సంతోష్ జగ్‌దలే భార్య ప్రగతి జగ్‌దలే**

" నేను ఉదయం నుంచి నిరంతరం వార్తలు చూస్తూనే ఉన్నా. ఈసందర్భంగా భారత ఆర్మీకి సెల్యూట్ చేస్తున్నా. ప్రధాని నరేంద్ర మోదీకి ధన్యవాదాలు. దేశ ప్రజల బాధను విని పాక్ ఉగ్రస్థావరాలపై ఎటాక్ చేసినందుకు కృతజ్ఞతలు. ఉగ్రవాదులపై దాడి చేస్తున్నట్లు వార్తలను విన్నప్పటినుంచి మా కుటుంబం మొత్తం ఎంతో సంతోషంగా ఉంది" **– శుభమ్ ద్వివేది తండ్రి సంజయ్ ద్వివేది**



# పన్నెండున్నరేళ్ల క్రితం కన్నీళ్లతో కోర్టు మెట్లు ఎక్కా: సబితా ఇంద్రారెడ్డి

హైదరాబాద్: ఓబుళాపురం మైనింగ్ కేసులో తనను సీబీఐ కోర్టు నిర్దోషిగా ప్రకటించడంపై మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తనను నిర్దోషిగా ప్రకటించిన న్యాయ వ్యవస్థకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఈ కేసు విషయంలో పన్నెండున్నరేళ్ల క్రితం కన్నీళ్లతో కోర్టు మెట్లు ఎక్కానని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేసుకున్నారు. ఎన్ని అపవాదులు వచ్చినా తన నియోజకవర్గ ప్రజలు మాత్రం తనకు అండగా నిలిచారన్నారు.

ఈ తీర్పు అనంతరం ఆమె కోర్టు వద్ద మీడియాతో మాట్లాడుతూ.. "ఏ తప్పూ చేయకపోయినా ఈ కేసులో నన్ను చేర్చడంపై బాధ పడ్డాను. న్యాయ వ్యవస్థ ద్వారా తనకు న్యాయం జరుగుతుందని నమ్మాను. ఈరోజు అదే జరిగింది. కానీ, ఇన్నేళ్లుగా నేను పడిన అవమానాలు, ప్రతిపక్షంలో ఉన్నవారు నన్ను అవినీతిపరురాలినని, జైలుకు పోతానని మాటలు అంటుంటే ఎంతో బాధపడ్డాను. అలా ప్రచారం చేసినా నా జిల్లా ప్రజలు, నియోజకవర్గం ప్రజలు నాపై సంపూర్ణంగా విశ్వాసం ఉంచారు. ఎవరెన్ని మాట్లాడినా నమ్మకుండా నన్ను గెలిపిస్తూ వచ్చారు. ఇన్నేళ్లుగా నాతో పాటు ఉండి ధైర్యం చెప్పిన అందరికీ కృతజ్ఞతలు" అని అన్నారు.

# కాంగ్రెస్ ఖేల్ ఖతం... దుకాణ్ బంద్

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాతో ఏం కాదు. ఏమీ చేయలేని స్థితిలో ఉన్నా. రాష్ట్రం దివాళా తీసింది. అని మాట్లాడటం సిగ్గు చేటు. ఇప్పటికే కాంగ్రెస్ పట్ల ప్రజలకు పూర్తి వ్యతిరేకంగా ఉన్నరు. నిన్న సీఎం మాటలతో కాంగ్రెస్ పనైపోయింది. ఖేల్ ఖతం దుకాణ్ బంద్. సీఎం వ్యాఖ్యలతో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కూడా మా భవిష్యత్తు ఏమిటనే భయంతో ఉన్నరు. ఇంటికి ఏదైనా సమస్య వస్తే ఇంటి పెద్ద కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ సమస్యను అధిగమించేందుకు యత్నిస్తరు. కానీ రాష్ట్రానికి పెద్దగా ఉన్న ముఖ్యమంత్రి అందుకు భిన్నంగా మాట్లాడి రాష్ట్రం పరువు తీసిండు. దేశం ముందు తలదించుకునేలా చేసిండు. యావత్ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని సీఎం నిన్న పూర్తిగా మంట కలిపారు. 4 కోట్ల తెలంగాణ ప్రజలకు ఇంతకంటే అవమానం మరొకటి లేనేలేదు.

ఢిల్లీకి పోతే అపాయిట్ మెంట్ కూడా ఇస్తలేరని చెప్పడం పచ్చి అబద్దం. ప్రధానమంత్రిని చాలా సార్లు కలిశారు. కేంద్ర మంత్రులను ఎప్పుడంటే అప్పుడు కలుస్తూనే ఉన్నడు. అయినా ఏం మాట్లాడుతున్నరు. "వీడొస్తే చెప్పులు కూడా ఎత్తుకుపోతరేమోననే భయంతో దగ్గరికి కూడా రానీయడం లేదు."అని అంటున్నడు. ఈ చెప్పులెత్తకపోవడమేంది? ఈ చెప్పులెత్తకపోవడమేంది? నాకైతే అర్థం కాలే. కాంగ్రెస్ లో అట్లనే చేస్తరేమో. ఆ పార్టీ సంస్కృతి అదేనేమో. 2023 డిసెంబర్ లో, 2024 జులైలో, 2025 ఫిబ్రవరిలో కూడా రేవంత్ రెడ్డి ప్రధాని నరేంద్రమోదీని కలిశారు. కేంద్ర మంత్రులైతే లెక్కేలేదు. నిన్న కూడా గడ్కరీ గారు కలిశారు. అయినా అపాయిట్ మెంట్ ఇయ్యడం లేదు. చెప్పులు ఎత్తకపోయేవాడిలా చూస్తున్నరనడం సిగ్గు చేటు.

సీఎం వ్యాఖ్యలను పరిశీలిస్తే.... ఆయన పూర్తిగా చేతులెత్తేశారు. హామీలను అమలు చేయలేం. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించలేం. ఇచ్చిన హామీలను అమలు చేయలేమని చెప్పిండు... ఇగ ప్రజలే ఆలోచించాలి. ఎన్నికలకు ముందు ఇదే రేవంత్ రెడ్డి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని చెప్పిండు. అయినా వంద రోజుల్లోనే 6 గ్యారంటీలను అమలు చేస్తానని హామీ ఇచ్చిండు. ఉద్యోగుల సమస్యలన్నీ పరిష్కరిస్తానన్నడు. హామీలను అమలు చేస్తామని బాండ్ పేపర్ కూడా రాసిచ్చారు. కానీ సీఎం సీటెక్కంగనే చేతులెత్తేసిండు. ఇగ మీ ఖర్మ అని చేతులెత్తిసిండు. ఓట్లేసి గెలిపించినందుకు మీ తీట మీది అని అంటున్నడు. ఇకపై రైతులకిచ్చిన హామీలను అమలు చేయడు. వృద్దులకు రూ.4 వేల ఫించన్ ఇయ్యడు. మహిళలకు రూ.2500లు ఇయ్యరు. తులం బంగారం ఇయ్యరు.

మాట తప్పిన కాంగ్రెస్ ను ఇగ వదిలిపెట్టే ప్రసక్తే లేదు. మాట ఇచ్చి తప్పినందుకు ఆ పార్టీ సంగతి తేలుస్తాం.

# పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలపై భారత్ మెరుపుదాడులు

(మొదటి పేజీ తరువాయి)


ప్రతిస్పందన ఎదురైనా.. నిలువరించేందుకు సరిహద్దుల వెంట ఎయిర్‌డిఫెన్స్ వ్యవస్థలు మొహరించాయి. బుధవారం ఉదయం 10.30 గంటలకు పాక్ ప్రధాని షరీఫ్ జాతీయ భద్రతా కమిటీతో సమావేశం కానున్నారు.

**'ఆపరేషన్ సిందూర్'.. ఉత్తర భారతంలోని పలు విమానాశ్రయాలు మూసివేత**

పహల్గాం ఉగ్రదాడికి కౌంటర్‌గా పాకిస్థాన్‌లోని 9 ప్రాంతాల్లో ఉగ్రస్థావరాలపై భారత్ సైన్యం మెరుపుదాడులకు దిగింది. ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఉత్తర భారతంలోని పలు ఎయిర్‌పోర్టులను మూసివేస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. జమ్ము, శ్రీనగర్, ధర్మశాల, లేహ్, అమృత్‌సర్ విమానాశ్రయాలను అత్యవసరంగా మూసివేసింది. తదుపరి ఆదేశాలు వచ్చే వరకు విమానాశ్రయాలు తెరవవద్దని ఆదేశాల్లో పేర్కొంది. కేంద్రం నిర్ణయంతో ఆయా ఎయిర్‌పోర్టుల్లో విమాన సేవలకు అంతరాయం ఏర్పడింది. మరో వైపు ఖతార్ ఎయిర్‌వేస్ పాకిస్థాన్‌కు విమాన సర్వీసులను తాత్కాలికంగా నిలిపివేసింది. పాక్ గగనతలం మూసివేయడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఆసంస్థ ప్రకటించింది. పరిస్థితిని సునిశితంగా గమనిస్తున్నామని, ప్రయాణికులు, సిబ్బంది భద్రతే తమ మొదటి ప్రాధాన్యని ఖతార్ ఎయిర్‌వేస్ తెలిపింది. శ్రీనగర్‌కు విమాన సర్వీసులు రద్దు చేసినట్లు స్పైస్ జెట్ ప్రకటించింది.

**స్పందించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్..**

పాక్ ఉగ్రస్థావరాలపై భారత్ చేపట్టిన దాడులపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్పందించారు. ఇండియా, పాక్ పరిస్థితి దారుణంగా ఉందన్నారు. ఉద్రిక్తతలు తగ్గించుకోవాలని ఇరు దేశాలకు సూచించారు. "ఇది హేయమైన విషయం. వారు దశాబ్దాలుగా ఘర్షణ పడుతున్నారు. దీనికి వీలైనంత తొందరగా ముగింపు పలకాలి. రెండు శక్తిమంతమైన దేశాలు రోడ్డుపైకి వచ్చి కొట్టుకోవాలని ఎవరూ కోరుకోరు. భారత్, పాక్‌కు ఎంతో చరిత్ర ఉంది. వీటి మధ్య ఎన్నో ఉద్రిక్తతలు ఉన్నాయి. అయితే ప్రపంచానికి శాంతి కావాలి. ఘర్షణలు వద్దు" అని అన్నారు.




**ఉదయం 10 గంటలకు ఆర్మీ ప్రెస్‌మీట్**

పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడికి భారత్ గట్టిగా ప్రతీకారం తీర్చుకుంది. పాకిస్థాన్ భూభాగంలోని తొమ్మిది ఉగ్ర స్థావరాలపై విరుచుకుపడింది. 'ఆపరేషన్ సిందూర్' విజయవంతగా నిర్వహించినట్లు సైన్యం ప్రకటించింది. ఈ మెరుపు దాడులకు సంబంధించిన వివరాలను భారత ఆర్మీ మరికొద్ది సేపట్లో వెల్లడించనుంది. బుధవారం ఉదయం 10 గంటలకు సైన్యం, విదేశాంగ శాఖ, రక్షణ శాఖ సంయుక్తంగా మీడియా సమావేశం నిర్వహించనుంది. ఇక, ఉదయం 11 గంటలకు భద్రతా వ్యవహారాలపై కేబినెట్ కమిటీ భేటీ కానుంది. అట కేంద్ర మంత్రివర్గం కూడా నేడు సమావేశం కానుంది.



# గాలికి ఏడేళ్ల జైలు

(మొదటి పేజీ తరువాయి)

పత్రాలు దాఖలు చేసింది. 2009లో నమోదైన కేసులో కోర్టు కేసులు, డిశ్చార్జి పిటిషన్‌లు, హైకోర్టులో క్వాష్ పిటిషన్‌లతో అడుగడుగునా జాప్యం జరుగుతూ వచ్చింది. సుప్రీంకోర్టు ఈ కేసు విచారణను పర్యవేక్షిస్తూ గడువు పొడిగిస్తూ వచ్చింది. చివరికి ఈ నెల 10లోగా పూర్తి చేయాలని గడువు విధించడంతో గత నెల 28న వాదనలు ముగించిన సీబీఐ కోర్టు మంగళవారం తీర్పు వెలువరించింది. 4 అభియోగ పత్రాల్లోనూ కలిపి సీబీఐ 9 మందిని నిందితులుగా చేర్చింది. విచారణ దశలోనే లింగారెడ్డి మృతి చెందగా, శ్రీలక్ష్మిని కేసు నుంచి డిశ్చార్జి చేస్తూ 2022 నవంబరులో తీర్పు వెలువరించింది. మిగిలినవారిలో నలుగురికి జైలు శిక్ష విధించగా, ఇద్దరిని నిర్దోషులుగా ప్రకటించింది.

**అక్రమ మైనింగ్‌కే పరిమితం**

కేంద్రం నోటిఫికేషన్ ప్రకారం సరిహద్దుల వివాదం, అక్రమ మైనింగ్‌పై దర్యాప్తు చేయడానికి సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. అనంతపురం సరిహద్దుల్లో బళ్లారి రిజర్వు ఫారెస్ట్‌లో ఓఎంసీ, బళ్లారి ఐరన్ ఓర్ ప్రైవేట్ లిమిటెడ్‌ల అక్రమ మైనింగ్‌తోపాటు రెండు రాష్ట్రాల సరిహద్దు వివాదంపై దర్యాప్తు చేయడానికి కేసు నమోదు చేసింది. సీబీఐ దర్యాప్తు నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 467ను సవాలు చేస్తూ ఓఎంసీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా 2010 డిసెంబరులో సింగిల్ జడ్జి సీబీఐ దర్యాప్తును రద్దు చేశారు. తరువాత సీబీఐ దాఖలు చేసిన అప్పీలుపై విచారించిన ధర్మాసనం 2010 డిసెంబరులో సింగిల్ జడ్జి ఉత్తర్వులను నిలిపివేసింది. అయితే అక్రమ మైనింగ్‌కే దర్యాప్తును పరిమితం చేసింది. సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన కమిటీ సరిహద్దుల వివాదాన్ని తేల్చేదాకా దాని జోలికి వెళ్లరాదని పేర్కొంది. ఈ ఉత్తర్వుల ప్రకారం అక్రమ మైనింగ్‌పై దర్యాప్తు పూర్తి చేసింది.

**ఆలయం కూల్చివేత**

లీజు ప్రాంతానికి సమీపంలో ఉన్న సుంకులమ్మ ఆలయాన్ని ఓఎంసీ ధ్వంసం చేసింది. అక్రమ మైనింగ్‌కు అడ్డుగా ఉందన్న కారణంగా ఆలయాన్ని కూల్చివేసింది. ఆలయం ఉన్న ప్రాంతలో నాణ్యమైన ఖనిజం ఉన్నందున స్థానికుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా ఆలయం కూల్చివేయడంతోపాటు అక్కడ అసలు గుడే లేదని నిందితులు బొంకారు.

# ఒక వ్యక్తిని దోషిగా నిలబెట్టేందుకు తెలంగాణను దివాలా రాష్ట్రంగా చూపొద్దు: ఎంపీ ఈటల



హైదరాబాద్: తెలంగాణ ఎన్నడూ పేద రాష్ట్రం కాదని.. నాయకులు వెనుకబడేసిన ప్రాంతమని భాజపా ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వమే ఈ ప్రాంతంలో రైల్వే, విద్యుత్, టెలిఫోన్ సౌకర్యాలు ఉన్నాయని చెప్పారు. ఒక వ్యక్తిని, ఒక పార్టీని దోషిగా నిలబెట్టేందుకు తెలంగాణను దివాలా రాష్ట్రంగా చూపొద్దన్నారు. సోమవారం ఓ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యల నేపథ్యంలో ఈటల ఈ విధంగా స్పందించారు.

నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "తెలంగాణ దివాలా తీసిన రాష్ట్రమని సీఎం రేవంత్ పేర్కొనడం సరికాదు. ధాన్యం దిగుబడి, జీఎస్‌డీపీ, వృద్ధిరేటు, అత్యధిక బడ్జెట్‌స్థాయి వంటి అంశాల్లో అగ్రస్థానంలో ఉంది. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని సీఎం ధ్వంసం చేస్తున్నారు. కొత్త రాష్ట్రమే అయినా తడబాటు లేకుండా గొప్పగా పురోగమిస్తున్నామని గతంలోనే చెప్పాను. 2014లోనే తెలంగాణ సొంత పన్నుల ఆదాయం రూ.29వేల కోట్లు. ఏటా రూ.5వేల కోట్ల నుంచి రూ.10వేల కోట్ల ఆదాయం పెరిగేది. 2023–24లో రూ.1.19లక్షల కోట్ల ఆదాయం రాష్ట్రానికి వచ్చింది. పన్నేతర ఆదాయం కూడా 2014లోనే రూ.6వేల కోట్లు.. 2023–24లో రూ.20వేల కోట్లు ఉంది. కేంద్రం పంపిణీ చేసే పన్నుల ఆదాయం కూడా క్రమంగా పెరుగుతోంది" అని ఈటల రాజేందర్ వివరించారు.

# ఆ మాటలు సీఎం ఆవేదనగా భావించాలి: మంత్రి శ్రీధర్‌బాబు

హైదరాబాద్: ఉద్యోగ సంఘాల తీరుపై సీఎం రేవంత్‌రెడ్డి అసహనం వ్యక్తం చేస్తూ మాట్లాడిన అంశంపై విమర్శలు రావడంతో మంత్రి శ్రీధర్‌బాబు స్పందించారు. తమ ముఖ్యమంత్రి ముక్కుసూటిగా మాట్లాడారని, ఆయన మాటల్ని ఆవేదనగానే భావించాలని చెప్పారు. మీడియాతో మంత్రి శ్రీధర్‌బాబు వివిధ అంశాలపై మాట్లాడారు.

"భాజపా నాయకులు పదవి దిగిపోవాలని అంటున్నారు. పహల్గాం ఘటనకు బాధ్యత వహించి భాజపా నేతలే పదవి నుంచి తప్పుకోవాలి. ఉద్యోగుల డిమాండ్లు ఒక్కొక్కటిగా పరిష్కరిస్తాం. హామీలు ఇచ్చేప్పుడే అన్ని అంచనాలు వేసుకొని ఇచ్చాం. ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ విషయంలో కక్ష సాధింపు లేదు. అధికారులు కొన్ని నియమ నిబంధనలు అనుసరించాల్సిందే. అందాల పోటీలకు, ఉద్యోగ సమస్యలకు లింక్ పెట్టొద్దు. రాష్ట్ర ప్రతిష్ఠతను ప్రపంచస్థాయిలో పెంచేందుకే ఈ పోటీలు నిర్వహిస్తున్నాం" అని అన్నారు.

# ప్రతి దేశం తెలంగాణ వైపు చూస్తోంది

**'మిస్ వరల్డ్' సీఈవో మోర్లే, రాష్ట్ర పర్యాటక మంత్రి జూపల్లి**

**10న ప్రారంభం... 31న ఫైనల్ పోటీలు**

హైదరాబాద్: ప్రపంచం ఒక్కటిగా ఉందనడానికి అందాల పోటీలు దోహదం చేస్తాయని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. పెట్టుబడులను ఆకర్షించి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడం, పీపీపీ విధానంలో పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు ఈ పోటీలను ఒక అవకాశంగా భావిస్తున్నామని చెప్పారు. ఈ నెల 10 నుంచి మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభం కానున్న నేపథ్యంలో హైదరాబాద్‌లోని ట్రైడెంట్ హోటల్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం చొరవతో 'మిస్ వరల్డ్' పోటీలను తెలంగాణకు తీసుకొచ్చారని మంత్రి తెలిపారు. మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ ఛైర్మన్, సీఈవో జూలియా మోర్లే మాట్లాడుతూ.. ప్రపంచంలోని ప్రతి దేశం ఇప్పుడు తెలంగాణ వైపు చూస్తోందన్నారు. .. వైద్య పర్యాటకం ఎంతో బాగుందని కితాబిచ్చారు. తెలంగాణ పర్యాటకాన్ని ప్రపంచానికి




పరిచయం చేసేందుకు మిస్ వరల్డ్ పోటీలు దోహదం చేస్తాయని తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతి, ఆహారం, పర్యాటకాన్ని ప్రపంచానికి చాటేందుకు ఈ పోటీలు దోహదం చేస్తాయని పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ చెప్పారు.

**హైదరాబాద్ రుచులు అద్భుతం: నందినీ గుప్తా**

మిస్ వరల్డ్ పోటీలకు సన్నద్ధత పూర్తయిందని.. ప్రదర్శనే మిగిలిందని మిస్ ఇండియా వరల్డ్ నందినీ గుప్తా చెప్పారు. అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చేందుకు 31వ తేదీ కోసం ఎదురుచూస్తున్నానని తెలిపారు. హైదరాబాద్ బిర్యానీ నుంచి ఇరానీ చాయ్ వరకు ఇక్కడి రుచులు అద్భుతంగా ఉన్నాయని వెల్లడించారు. మే 31న జరిగే 72వ మిస్ వరల్డ్ ఫైనల్ పోటీల్లో నటుడు సోనూసూద్‌ను మానవతావాద అవార్డుతో సత్కరించనున్నట్లు మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ ప్రకటించింది. తన ఫౌండేషన్ ద్వారా సామాజిక అభ్యున్నతికి చేసిన కృషికి, కొవిడ్ సమయంలో అందించిన సేవలకు ఆయనకు ఈ అవార్డు బహూకరిస్తున్నట్లు తెలిపింది.




పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో.. నియోజకవర్గ పరిధిలోని. వివిధ గ్రామాలు, మున్సిపాలిటీలు, డివిజన్లకు సంబంధించిన 101 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన. 46 లక్షల రూపాయల విలువైన చెక్కులను పంపిణీ చేసిన పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి హాజరైన కార్పొరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, పుష్ప నగేష్, అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, గుమ్మడిదల మాజీ జడ్పిటిసి కుమార్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

– వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు:



జి హెచ్ ఎం సి నూతన కమిషనర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఆర్.వికర్ణన్ ని జి హెచ్ ఎం సి ప్రధాన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, టిఆర్ఎస్ నాయకులు గంధం నాగేశ్వరరావు, బన్నాల ప్రవీణ్ తదితరులు దృశ్యం. – ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి)



## తిరుపతి తరహా గుట్టలో హరినామ సంకీర్తనలకు అవకాశం కల్పించాలి....

### ప్రభుత్వం చొరవ చూపాలి: విజయ శంకర స్వామీజీ

సికింద్రాబాద్, మే 06 (వాయిస్ టుడే ప్రతినిధి): యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి సన్నిధిలో తిరుపతి తరహా నిత్య అఖండ హరినామ సంకీర్తన జరగాలని, ఆ అవకాశం భజన బృందాలకు కల్పించాలని అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతి విజయ్ శంకర్ స్వామిజీ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం రోజు అన్నమయ్య కళాక్షేత్రం, హైందవ భక్తి కలా సమ్మేళనం ఆధ్వర్యంలో ధర్నాచౌక్లో నిరసన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతి విజయ శంకర స్వామించి ఉపాధ్యక్షులు మారన్న మాట్లాడారు. సనాతన ధర్మానికి ఊపిరి యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి ఆలయమని ఆలయంలో తిరుపతి తరహాలో అఖండ సంకీర్తనలకు 3 సంవత్సరాల నుంచి ప్రయత్నాలు చేస్తున్న దేవస్థానం అనుమతి ఇవ్వడం లేదని, తక్షణమే ప్రభుత్వం చొరవ చూపి అవకాశం కల్పించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో హిందూ ధర్మాన్ని సాంస్కృతిని సాంప్రదాయాలను ప్రతి ఒక్కరికి అలవర్చడం కోసం దేవాలయాల్లో భక్తి భావంతో కళారూపాలు ప్రదర్శన ద్వారా ఆధ్యాత్మిక భావజాలాన్ని స్వామివారి భక్తుల దగ్గర తీసుకెళ్లడం కోసం హరినామ సంకీర్తనలు నిరంతరాయంగా ప్రభుత్వం భజన కళాకారులతో నిర్వహించాలని కోరారు. అనేక కళారూపాలు స్వామివారిని కొలుచు కుంటూ కళారూపాల ప్రదర్శనలు ఇవ్వడానికి వేల బృందాలు వేల మంది కళాకారుల సిద్ధంగా ఉన్నారని వెంటనే దేవాదాయ శాఖ, ప్రభుత్వం కళాకారులకు అవకాశం కల్పించాలని కోరారు. అఖండ లక్ష్మీ నరసింహ నామ భజన సంకీర్తన చేయుటకు దేవాలయంలో 12 గంటల పాటు అఖండ హరినామ సంకీర్తన జరగాలని, రోజుకు 6 బృందాల భజనకు అవకాశం కల్పించాలని, కళాకారులు భజన చేసుకొనుటకు శాశ్వత భజన వేదిక సౌండ్ సిస్టం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## మంత్రివర్గంలో జనాభా దామాషా పాటించాలి

### బిసి డెమొక్రటిక్ జేఏసీ చైర్మన్ కోలా జనార్ధన్



సికింద్రాబాద్, మే 06 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో జనాభా దామాషా పాటించాలని బీసీ డెమోక్రటిక్ జేఏసీ చైర్మన్ కోలా జనార్ధన్ డిమాండ్ చేశారు. మంగళవారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సామాజిక ప్రజాస్వామ్య జెఎసి రాష్ట్ర కమిటీ సమావేశం చైర్మన్ చెన్న రాములు, గుజ్జ కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి కోలా జనార్ధన్ హాజరై మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా జనాభా దామాషా ప్రకారం రాజకీయ రిజర్వేషన్లు రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్ ప్రకారం ఆర్డినెన్స్ ద్వారా చట్టం చేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగినంత బడ్జెట్ కేటాయించి మహిళా రిజర్వేషన్లు 33 నుండి 50% పెంచి జనాభా దామాషా ప్రకారం వర్గీకరణ చేసి అమలు చేయాలని కోరారు. అధికారంలో ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నామినేటెడ్ పోస్టుల్లో కుల జనాభా దామాషా ప్రకారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి దేశవ్యాప్తంగా గుజరాత్ బీహార్ రాష్ట్రాలను ఆదర్శంగా తీసుకొని మద్యపాన నిషేధం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సత్యం గౌడ్, నందగోపాల్, స్వరూప, సూర్యనారాయణ, శకుంతల,వశపాక పాల్గొన్నారు.




## ఓయూలో మావోయిస్టుల దిష్టిబొమ్మ దహనం...

సికింద్రాబాద్, మే 06 (వాయిస్ టుడే ప్రతినిధి): కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులకు వ్యతిరేకంగా చేపట్టిన ఆపరేషన్ కగార్ కు మద్దతుగా ఏబీవీపీ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో మావోయిస్టుల దిష్టిబొమ్మను మంగళవారం దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆపరేషన్ కగార్ ను కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఎంతోమంది అమాయకులను చంపి రక్తపుటేరులు పారించిన మావోయిస్టులకు మద్దతుగా మాట్లాడుతున్న సీఎం రేవంత్ రెడ్డి నక్సలైట్ ప్రభావిత కుటుంబాలకు సాగిలపడి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నక్సలైట్లతో కేంద్ర ప్రభుత్వం ఎందుకు శాంతి చర్చలు జరపాలో చెప్పాలని కోరారు. దేశ భద్రత కోసం పనిచేస్తున్న ఎంతోమంది పోలీసులను కిరాతకంగా నక్సలైట్లు చంపారని గుర్తు చేశారు.

## నత్త నడకన నాలా పనులు...

### నెల రోజులుగా రహదారి మూసివేత...

సికింద్రాబాద్, మే 06 (వాయిస్ టుడే ప్రతినిధి): నెల రోజులకు పైగా రహదారిని పూర్తిగా మూసివేసి ప్రజలను, వాహనదారులను ఇబ్బందులకు గురి చేస్తూ, అనేక కార్యక్రమాలతో కలకలలాడే సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో కార్యక్రమాలు కొనసాగక బోసి పోవడానికి కారణం అవుతున్న నాలా నిర్మాణ పనులు. ఎస్.ఎన్.డి.పి పథకం లో భాగంగా వరద నీటి మళ్లింపు భూగర్భ జల సంరక్షణ కోసం 89 లక్షల రూపాయలతో చేపట్టిన నాలా పనులు గత ఆరు నెలలుగా నత్త నడకన కొనసాగుతున్నాయి. అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో పనుల పట్ల కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రం ప్రధాన ద్వారాల ముందే గత నాలుగు నెలల క్రితం ప్రారంభమైన నాలా పనులు మెల్లిగా నత్త నడకన కొనసాగుతున్నాయి. కాంట్రాక్టర్ పనులను సజావుగా కొనసాగించడం లేదని, గత నెల రోజుల నుండి రహదారిని పూర్తిగా మూసివేసి (పాక్షికంగా నాలుగు నెలలు) ప్రజలను వాహనదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారనీ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పనుల్లో ప్రమాద నివారణ చర్యలు చేపట్టకపోవడం వల్ల చిన్నపాటి వర్షానికి రోడ్డు కూలి ప్రమాదానికి నిలయంగా తయారైంది. వివరణ కై ప్రాజెక్ట్ అధికారిని, కాంట్రాక్టర్ ను సంప్రదించాలని ప్రయత్నించిన వారు అందుబాటులో ఉండకపోవడం గమనార్హం.






## ఎమ్మెల్సీను కలిసిన ఎంఐఎం నాయకులు

హైదరాబాద్.. 6 మే (వాయిస్ టుడే): దారుస్సలామ్ ఎంఐఎం కార్యాలయంలో హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపొందిన జనాబ్ మిరజా బేగ్ ను శుభాకాంక్షలు తెలిపిన ఎంఐఎం పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో చార్మినార్ ఎమ్మెల్యే జనాబ్ జులఫెకార్ అలీ.. మరియు ఎంఐఎం నాయకులు అన్వర్ సాదత్.. జూబ్లీహిల్స్ ఇంచార్జ్.. ఎర్రగడ్డ మహమ్మద్ అజార్.. షేక్ జఫర్ ఎంఐఎం శ్రీనగర్ కాలనీ ప్రెసిడెంట్.. వై నగేష్.. షేక్ కలీమ్ షేక్ షరీఫ్.. నవీన్ ఫిరోజ్ నదీమ్.. రఫిక్ అన్వర్ ఇతరులు పాల్గొన్నారు.



## పదవ తరగతి ఫలితాల్లో సత్తాచాటిన శ్రీ చైతన్య విద్యార్థులు

జూబ్లీహిల్స్ 6 మే (వాయిస్ టుడే) అమీర్ పేట్.శ్రీ. చైతన్య కళాశాల.. ఇటివల ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో తమ విద్యార్థులు సత్తా చాటడం సంతోషంగా ఉందని అమీర్పేట లోని అమీర్పేట్ 1 శాఖ శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపల్ ప్రశాంతి కిరణ్ తెలిపారు. తమ విద్యార్థి చింతల ధానుశ్రీ అత్యధికంగా 600 ల మార్కులకు 587 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలువడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. 580 పైన మార్కులు నలుగురు విద్యార్థులు సాధించారని, 500లకు పైగా 45 మంది విద్యార్థులు సాధించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రశాంతి కిరణ్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల ప్రోత్సాహం, తల్లిదండ్రుల సహకారం, విద్యార్థుల శ్రమ ఉంటే ఏదైనా సాధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ అనిత , జోనల్ కోఆర్డినేటర్ మురళి కృష్ణ , డీన్ శ్రీకాంత్ గౌడ్ , సి బ్యాచ్ ఇంచార్జ్ కళ్యాణి , టెన్త్ ఇంచార్జీలు శైలజ , క్యాంపస్ ఇంచార్జి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## కోటి 70 లక్షల రూపాయలతో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆధునీకరణ

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### నిరుపేదలకు ఆధునిక వైద్యం అందించడమే లక్ష్యం..

పటాన్చెరు : పటాన్చెరు పెద్ద ఆసుపత్రిగా పేరుందిన టంగుటూరి అంజయ్య ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో కోటి 70 లక్షల రూపాయలతో ఆధునీకరణ పనులు చేపడుతున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో 70 లక్షల రూపాయలతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వందే పడకలతో ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగుల సంఖ్యకు అనుగుణంగా సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఆస్పత్రి నిర్మించి దశబ్ధి కాలం పూర్తి కావడం మూలంగా.. పైపులైన్లు, డ్రైనేజీలు, డోర్లు, ఫ్లోరింగ్ మరమ్మత్తుల కోసం ప్రభుత్వం ఇటీవల 70 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ నిధులతో పాటు ఏరియా ఆసుపత్రి పక్కనే నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిధుల నుండి మరో కోటి రూపాయలు ఏరియా ఆసుపత్రి మరమ్మతుల కోసం కేటాయించబోతున్నట్లు తెలిపారు. త్వరితగతిన పనులను పూర్తి చేయాలని సంబందించిన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, ఆస్పత్రి సలహా సంఘం కమిటీ సభ్యులు కంకర సీనయ్య, ఆస్పత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, టీఎస్ఎంఐడిసి ఏఈ రవీందర్ రెడ్డి, ఆస్పత్రి ఆర్ఎంవో ప్రవీణ, డాక్టర్ సల్మా, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ పద్మావతి హై స్కూల్ 10వ తరగతిలో ప్రతిభావంతులైన విద్యార్థులను సన్మానించిన “కాట దంపతులు

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: అమీనపూర్ గ్రామంలోని శ్రీ పద్మావతి హై స్కూల్లో 10వ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పటాన్చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ కాట శ్రీనివాస్ గౌడ్ మరియు సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి కాట సుధా శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేకంగా అభినందించి, ఘనంగా సన్మానించారు. ఈ పరీక్షల్లో స్కూల్ ఫస్ట్గా 568 మార్కులతో బిందు, స్కూల్ సెకండ్గా 550 మార్కులతో దివ్య, దొరస్వామి, అలాగే ప్రీతి, సాయిరాం (535 మార్కులు) ప్రతిభ కనబరిచారు. 500కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులందరిని ప్రత్యేకంగా అభినందించి, వారికి ఉత్తమ భవిష్యత్తు కోసం శుభాకాంక్షలు తెలిపారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
బుధవారం, 7 మే 2025



## మంచినీరు, డ్రైనేజ్ సమస్యలు తలెత్తకుండా పరిష్కరిస్తాం

### ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్....

సికింద్రాబాద్, మే 0 6 (వాయిస్ టుడే ప్రతినిధి): మంచినీరు, డ్రైనేజ్ సమస్యలు తలెత్తకుండా సమస్యలను పరిష్కరిస్తామని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ నియోజకవర్గంలోని బస్తీ వాసులకు హామీ ఇచ్చారు. మంగళవారం రోజు ఆయన ముషీరాబాద్ నియోజకవర్గంలోని అడిక్మెట్ డివిజన్ నేషనల్ గల్లి, వడ్డెర బస్తీ, పోచమ్మ బస్తి ల్లో పర్యటించారు. ఈ సందర్భంగా బస్తివాసులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజ్, కలుషిత మంచినీరు సమస్య లను తొందరగా పరిష్కరించాలని పరిస్థితుల అనుకూలంగా పాత డ్రైనేజ్, మంచినీటి పైపు లైన్లను మార్చి కలుషిత మంచినీటి సమస్యను పరిష్కరించాలని జలమండలి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు ముఠా జై సింహా, స్థానిక డివిజన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్యాంసుందర్ చిట్టి, అస్లాం, నేత శీను, మాధవ్, అబ్బు బాయ్, కిషోర్, ఖలీల్, యూనిస్, రాజు, శీను, వెంకటేష్, చాంద్ భాయ్, ఆబేద్, ముక్రం, శేషు, సాయి గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ యూనియన్ పదవ సంవత్సరాల వార్షికోత్సవ సంబరాలు

జూబ్లీహిల్స్ 6 మే (వాయిస్ టుడే ): రహేమత్ నగర్ డివిజన్ హెచ్ఎఫ్ నగర్ లో ఉన్న గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ యూనియన్ కార్యాలయం 9 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా యూనియన్ కార్యాలయంలో కేక్ కటింగ్ కార్యక్రమం సెంట్రింగ్ కార్మికులు ఏర్పాటు చేశారు. సందర్భంగా సెంట్రింగ్ అధ్యక్షుడు అహ్మద్ మాట్లాడుతూ 2016లో ఏర్పాటైన తమ యూనియన్ 9 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు.. తమ యూనియన్ ఆధ్వర్యంలో సెంట్రింగ్ కార్మికులను అనేక సేవలు అందించామని గుర్తు చేశారు.. ఈ కార్యక్రమంలో. యాదగిరి.. టైసన్ శ్రీను రాంబాబు.. కోలన్ కృష్ణ సంగమేష్.. ఇతర కార్మికులు పాల్గొన్నారు



## అంతర్జాతీయ స్థాయిలో శివకుమార్, రమేష్ యాదవ్ పవర్ లిఫ్టింగ్‌లో ప్రధమ, ద్వితీయ స్థానాల్లో ప్రతిభ చూపిన శివకుమార్, రమేష్ యాదవ్

కూకట్‌పల్లి, మే 6(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ లో కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేట్ అంబేద్కర్ నగర్ కు చెందిన పాతపల్లి శివకుమార్ 59 కేజీల కేటగిరిలో మొదటి బహుమతి, అలాగే రమేష్ యాదవ్ 66 కేజీల విభాగంలో రెండవ బహుమతి, ప్రదీప్ యాదవ్ 115 కేజీలు బెంచి ప్రెస్ లో సిల్వర్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వారిద్దరిని సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూకట్ పల్లి నియోజకవర్గానికి చెందిన అనేక మంది యువత రాష్ట్ర స్థాయిలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో క్రీడల్లో విజయం సాధించడం ఎంతో ఆనందించదగ్గ విజయమని అన్నారు. ఈ నేపథ్యంలో తల్లితండ్రులు కూడా క్రీడల పట్ల ప్రోత్సహిస్తే వారు మరిన్ని విజయాలు సాధిస్తారని, క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యం పెంచే అత్యుత్తమ సాధనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ నగర్ అధ్యక్షులు పాతపల్లి కృష్ణ పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ధైర్యంగా ప్రజల ముందుంచిన ముఖ్యమంత్రి అభినందనీయుడు

### టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం




కూకట్‌పల్లి, మే 6(వాయిస్ టుడే): నగరంలోని గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన టీపీసీసీ అధికార ప్రతినిదులు డా. సత్యం శ్రీరంగం, బెల్లయ్య నాయక్ (గిరిజన కార్పొరేషన్ చైర్మన్). ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ బీఆర్ఎస్ కొత్త కుట్రలు..అప్పుడు విద్యార్థులను రెచ్చగొట్టారు.. తరువాత రైతులను రెచ్చగొట్టారు..పని చేయకుండా ఐఏఎస్ లను రెచ్చగొట్టారు..కొత్తగా ఇప్పుడు ఆర్టీసీ కార్మికులను..ఉద్యోగ సంఘాలను రెచ్చగొట్టి ప్రభుత్వం మీద యుద్ధం ప్రకటించేలా పావులు కదుపుతున్నారు. ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. అదేవిధంగా ఒకవైపు ఆర్టీసీ సమ్మె చేయడానికి ప్రభుత్వానికి నోటీస్ లు ఇచ్చారు. అదే సమయంలో ఉద్యోగ సంఘాలు తాము సమ్మెకు కు వెళతామని ప్రభుత్వానికి అల్టిమేటం ఇచ్చారు. మంగళవారం వాళ్ళతో చర్చలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తుతం ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంలో ఉందని, వచ్చే ఆదాయం జీతాలకు పథకాలకు సరిపోవడం లేదని, బయట అప్పు పుట్టడం లేదని వాస్తవాలు లెక్కలు.. ఆదాయం ముందు పెట్టి మీరే నిర్ణయించండి.. నేను ఏ పథకం ఆపాలి..మీరే చెప్పండి..మీరు ఉద్యమం చేయాలనుకుంటే అది ప్రజల మీదనేనని తేల్చి చెప్పాడు.. గతం లో కెసిఆర్ ప్రభుత్వంలో మాట్లాడే ధైర్యం ఎన్నడు ఉద్యోగసంఘులు చేయలేదు.. కెసిఆర్ చెప్పిన ప్రతిదానికి తల ఊపడం తప్ప మరో ఆప్షన్ ఉండేది కాదు.. జీతాలు 15 తారీకు ఇచ్చినా అడిగే ధైర్యం లేదు..ఒక విధంగా చెప్పాలంటే ఉద్యోగస్తుల ను కెసిఆర్ గౌరవంగా ఎన్నడు చూడలేదు..ఉద్యోగ సంఘాల నేతల తోకలు కత్తిరించి..వాళ్ళ జుట్టు గుప్పెట్లో పెట్టుకొన్నాడు. ఆర్టీసీ ఉద్యోగులు సమ్మెచేసి ఎంతో మందికి నెలల తరబడి జీతాలు లేక మరణిస్తే కూడా కెసిఆర్ పట్టించుకోలేదు..ఆర్టీసీ మేఘా కృష్ణారెడ్డి కి కట్టపెట్టడానికి అన్ని ఏర్పాట్లు జరిగిపోయాయి..ఎలక్ట్రిక్ బస్ ల కొనుగోళ్లు జరిగిపోయాయి..ఉద్యోగస్తులు బలవంతం చేసి వాలంటరీ రిటైర్మెంట్ కు బలవంతం చేశారు. ఉద్యోగస్తులకు ఎవరూ ఊహించని జీతాలు వస్తూనే ఉన్నాయి.. కానీ ఇంకా అసంతృప్తి ఎందుకు..?ప్రభుత్వం ఉదాసీనం గా ఉండటమే తప్పా..?మీకు జీతాలు కష్టం గా ఉన్నా1వ తారీకు ఇవ్వడం ప్రభుత్వ తప్పా..?వాస్తవాలు తెలుసుకోకుండా మీ పోరాటం ఎవరి మీద చేస్తారు..?అసలు మీరు చేస్తున్న ఉద్యోగానికి మీరూ న్యాయం చేస్తున్నారేమో గుండె మీద చేయు వేసుకొని చెప్పండి అని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలా ఉంటే ఏంటి? వచ్చే వాడు చూసుకుంటాడు? వచ్చే వాడు అనుభవిస్తాడు అని బాధ్యత లేకుండా వ్యవహరించి ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన కేసీఆర్ కంటే ప్రస్తుత పరిస్థితిని ప్రజలకు చెప్పి సహకరించమని కోరడం మంచి పరిణామం అని అన్నారు. మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ కార్మికులతో చర్చలు చేసినప్పుడు వాస్తవాలు బయట పడ్డాయి..గత ప్రభుత్వంలో సమ్మె చేస్తే ఎంతమంది ప్రాణాలు కోల్పోయారు, ఆ ప్రభుత్వం ఎన్ని బాధలు పెట్టింది అన్ని విషయాలు వాళ్ళ దృషి కి తేగా వాస్తవాలు తెలుసుకొని కేటీఆర్ డ్రామాలు అర్థం చేసుకొన్న కార్మికులు సమ్మె విరమించారు. రేవంత్ రెడ్డి గారిని దూషించిన తీరు..రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులను చివరికి, బావమర్ది..ఇయ్యంకుడు నీ కూడా వదల లేదు..పదేపదే దొంగ అని రేవంత్ రెడ్డి గారిని అనడం ద్వారా తాను సంతోష పడుతూ పిచ్చి జోక్స్ తో ప్రక్క వారిని నవ్విస్తూ తన స్థాయి దిగజార్చుకొని ఒక జోకర్ హావభావాలు లతో రేవంత్ రెడ్డి సీఎం పదవికి పనికిరాడు అని చెప్పే ప్రయత్నం చేశాడు. డిల్లీ కి 42 సార్లు వెళ్ళడం తోనే ఖజానా ఖాళీ అయ్యిందని చెప్పడం పెద్ద జోక్.. కెసిఆర్ ఫాం హౌస్ లో పడుకొని పాలన చేస్తే పోలీస్..సచివాలయ సిబ్బంది ప్రతి రోజు ఫాం హౌజ్ కు వెళ్ళడం..కెసిఆర్ కోసం కిలోమీటర్ ల కొద్ది పోలీస్ సెక్యూరిటీ కి ఎన్ని వందల కోట్లు ఖర్చు చేశాడో కేటీర్ కు తెలియకపోవడం విచిత్రం. కెసిఆర్ పనికి మాలిన పాలనకు జనం చీకొడితే అధికారం దూరమైతే ఇంకా సిగ్గులేకుండా మీడియా ముందు తప్పుడు లెక్కలు తప్పుడు మాటలతో రేవంత్ రెడ్డి వారిమీద బురద చల్లడం తో ప్రజలు చీదరించుకొన్నారు.కేటీఆర్ చేసిన తప్పుడు ఆరోపణల కు వెంటనే బుద్ధి చెప్పాలన్నారు.



## దేశంలో నేటికీ పూర్తి స్థాయిలో రాజ్యాంగం అమలు జరగడంలేదు

### రాజ్యాంగం ఆవశ్యకత అంశంలో పలువురు ప్రముఖ వక్తలు

కూకట్ పల్లి, మే 6(వాయిస్ టుడే) : తెలంగాణా భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో తెలంగాణ కలాల, గళాల వేదిక చైర్మన్ దరువు అంజన్న ఆధ్వర్యంలో భారత రాజ్యాంగము ఆవశ్యకత పై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా కవులు, కళాకారులు, పెద్ద ఎత్తున పాల్గొన్న వక్తలు పలు అంశాలపై మాట్లాడుతూ రాజ్యాంగం ఆవశ్యకత అనే అంశంపై వర్క్ షాప్ నిర్వహిస్తున్న కవి, గాయకులు దరువు అంజన్న ను వక్తలు అభినందించారు. ఈ నేపథ్యంలో

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భారత ప్రజల అభ్యున్నతికై రచించిన రాజ్యాంగం వల్ల భావ ప్రకటన స్వేచ్ఛ మనకు లభించిందని, కానీ ప్రస్తుతం దేశంలో పూర్తి స్థాయిలో రాజ్యాంగం అమలు జరగడం లేదని స్పష్టం చేశారు. ఈ మేరకు రాజ్యాంగం పూర్తి స్థాయిలో అమలు జరిగితే, సమానత్వం, సౌభ్రాతృత్వంతో కలిసి మెలిసి ఉండేవారని, కులాలు ,మతాలు అంటూ విద్వేషాలతో జీవిస్తున్నారని,ఇన్నేళ్ల స్వతంత్ర భారతంలో ఏ ఒక్క రాజకీయ పార్టీ రాజ్యాంగం అమలుకు పూర్తి స్థాయిలో కృషి చేయడం లేదని తెలిపారు, ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి ఏసీపీ శ్రీనివాస్ రావు, పాశం యాదగిరి,బత్తుల సిద్దేశ్వర్ పటేల్,ఆస్కాని మారుతి సాగర్,సృజన హాస్పిటల్ డైరెక్టర్ విజయ్,కవి గాయకులు జిలకర శ్రీనివాస్,సొంటి రెడ్డి పున్నా రెడ్డి,గడ్డమీది బాల్ రాజ్, సిపిఎం నాయకుడు ఉమా మహేష్, అంజి బాబు, కవులు, కళాకారులు ,పాత్రికేయ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.




## చిలుకానగర్ ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతిలో అత్యధిక మార్కులు పొందిన విద్యార్థులను సన్మానించిన తెలంగాణ సంపత్



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- పదవతరగతి పరీక్షలో మెరుగైన ఉత్తీర్ణత సాధించిన చిలుకానగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థి తెలంగాణ సంపత్ సన్మానించారు. అధిక మార్కులు సాధించి, అత్యధిక ఉత్తీర్ణత సాధించిన చిలుక నగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 1) బి. అక్షయ-540, 2)ఎస్.సౌమ్య-493,3) బి. ప్రవీణ్ -485,4)ఎం.పూజిత -482,5)చ.ఆన్ సాయి -481,విద్యార్థులను తెలంగాణ సంపత్ అభినందించారు. అనంతరం తెలంగాణ సంపత్ మాట్లాడుతూ చిలుక నగర్ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని అలాగే విద్యార్థులకు చదువు పరంగా కానీ ఎలాంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకు వస్తే పరిష్కారానికి నా వంతు కృషి చేస్తానని తెలుపడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అంజి రెడ్డి, సునీల్ నాయక్ నవీన్ యాదవ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా గోపిశెట్టి వినీత్ జన్మదిన వేడుకలు



కూకట్‌పల్లి, మే 6(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేట్ ప్రాంతానికి చెందిన గోపిశెట్టి వినీత్ జన్మదిన వేడుకలు మంగళవారం కుటుంబ సభ్యులతో ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో మాతృమూర్తి గోపిశెట్టి పద్మావతి, సోదరడు వదినలు కుటుంబ సభ్యులు, మరియు సహధర్మచారిణి భార్య, చిన్నారి చిరంజీవులు గోపిశేటి దిలీప్ కుమార్, గోపిశెట్టి వరునిక, గోపిశెట్టి అనిల్ కుమార్, గోపిశెట్టి ప్రియాంక, గోపిశెట్టి సరళ,గోపిశెట్టి పునీత్ కుమార్, గోపిశెట్టి ఇషిక, గోపిశెట్టి తనుష్ కుమార్ పాల్గొని హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళు కుటుంబ సభ్యులతో సుఖశాంతులతో జీవించలని ఆశీర్వదించారు.

## రాష్ట్ర కోఆర్డినేటర్ జిట్టా సునీల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో పునీత్‌ను అభినందించిన బండి రమేష్

కూకట్‌పల్లి, మే 6(వాయిస్ టుడే): జవహర్ బాల్ మంచ్ రాష్ట్ర కోఆర్డినేటర్ జిట్టా సునీల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఇటీవల జేబీఎం “చిల్డ్రన్స్ క్యాంప్-2025” తెలంగాణ రాష్ట్ర స్థ ఈ లో జరిగిన పిల్లల ఎన్నికలలో వైస్ ప్రెసిడెంట్ గా కూకట్ పల్లి నియోజకవర్గం నుంచి గెలుపొందిన పునీత్ ను కాంగ్రెస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్ అభినందించారు. ఈ సందర్భంగా జవహర్ బాల్ మంచ్ ఆధ్వర్యంలో పిల్లలకు రాజ్యాంగం లక్ష్యాలు, ఆశయాలు- స్ఫూర్తి మీద అవగాహన కల్పిస్తూ అలాగే ఎప్పటికప్పుడు ‘తిత్లి యూనిట్లను’ ఏర్పాటు చేస్తూ పిల్లల లక్ష్యాలను సరదాగా మరియు ఆహ్లాదకరంగా చేరుకోవడంలో సహాయపడుతూ ఉంటుందని, అలాగే ఈ కార్యక్రమంలో తితిలి యూనిట్ పిల్లలు రమేష్ ను కలిశారు. ఈ కార్యక్రమంలో సునీల్ కుమార్ యాదవ్ పిల్లలను బాగా ప్రోత్సహిస్తూ, వారికి మార్గ నిర్దేశం చేస్తూ, మంచి అలవాట్లను అలవాటు చేసుకుని భవిష్యత్తులో పిల్లలు తమ లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షిస్తూ ఆయన ముందుకు సాగుతున్నారు.



# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద
- కాత్రియాల జడ్.పి.హెచ్.ఎస్ వేసవి శిక్షణ శిబిరాన్ని పరిశీలించిన కలెక్టర్.
- దమ్మన్నపేట ధాన్యం కొనుగోలు కేంద్ర కలెక్టర్ పరిశీలన
- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కలెక్టర్ క్షేత్రస్థాయి పరిశీలన
- ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆకస్మిక సందర్శన



వరంగల్ ( వాయిస్ టుడే ) మే 06 : భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. భూభారతి పైలెట్ ప్రాజెక్టులో భాగంగా మంగళవారం వర్ధన్నపేట మండలంలోని ఉప్పరపల్లి, దివిటిపల్లి గ్రామాల్లో నిర్వహించిన రెవిన్యూ సదస్సుల్లో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వారి సమస్యలను గురించి తెలుసుకున్నారు. భూభారతి చట్టంపై అవగాహన కల్పించి, వారికున్న సందేహాలను నివృత్తి చేశారు. భూ సంబంధిత సమస్యలు ఉన్నవారు నిర్ణీత ప్రొఫార్మాలో సరైన విధంగా దరఖాస్తు చేసుకునేలా సహకరించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు.

ఫార్మార్ రిజిస్ట్రర్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కరించి, వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం అమలు చేస్తోందని తెలిపారు. సదస్సుల్లో భూ రికార్డులలో పేరు తప్పులు విస్తీర్ణం హెచ్చుతగ్గులు వారసత్వ భూములు భూ స్వభావం, తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం వంటి వాటిని పరిష్కరిస్తున్నామన్నారు.

### కాత్రియాల జడ్.పి.హెచ్.ఎస్ వేసవి శిక్షణ శిబిరాన్ని పరిశీలించిన కలెక్టర్

వర్ధన్నపేట మండలం కాత్రియాల జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో జరుగుతున్న వేసవి శిక్షణ శిబిరాలను కలెక్టర్ డాక్టర్ సత్య శారద పరిశీలించారు. పిల్లలు క్రీడలు మరియు ఇతర సహా పాఠ్య కార్యక్రమాల్లో పాల్గొనేలా చూడాలని, తద్వారా వారి శారీరక, అభిజ్ఞ సామర్థ్యాలను ప్రోత్సహించడంతో పాటు విద్యార్థుల సజాత్మకతను పెంపొందించాలని అధికారులను సూచించారు.

దమ్మన్నపేట ధాన్యం కొనుగోలు కేంద్ర కలెక్టర్ పరిశీలన

దమ్మన్నపేట ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి కొనుగోలు కేంద్రాల నిర్వహణ సిబ్బంది పనితీరు ధాన్యం నాణ్యత రైతుల అవసరాలు, డబ్బుల చెల్లింపు తదితర అంశాలను పరిశీలించారు. కేంద్రాల్లో ప్యాడి క్లీనర్లు, గన్ని బ్యాగులు, టార్పాలిన్లు, తాగునీటి అందుబాటులో ఉండాలన్నారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కార్యదర్శికంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు.

సమస్యలు ఉన్నాయని ధాన్యం ఎగుమతి కొరకు ప్రస్తుతం ఉన్న ఒక లారీ ట్రిప్పు బదులు మరో లారీ ఏర్పాటు చేయాలని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా అదనంగా లారీ ఏర్పాటు చేయాలని పౌరసరఫరాల జిల్లా మేనేజర్ ను చరవాణిలో కలెక్టర్ ఆదేశించారు.

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కలెక్టర్ క్షేత్రస్థాయి పరిశీలన

వర్ధన్నపేట మండలంలోని వర్ధన్నపేట, ఉప్పరపల్లి, రామవరం గ్రామాలలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అయితే అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల స్థితిగతులను పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక అత్యంత పారదర్శకంగా నిరుపేదలకు అందేలా జరగాలని అధికారులకు ఆదేశించారు.

### మంచినీటి సరఫరా పరిశీలన

రామవరం గ్రామంలో కలెక్టర్ నేరుగా గృహిణి తో మంచినీటి సరఫరా సక్రమంగా అవుతుందా అని అడుగగా, చివరి ఇంటి వరకు ప్రతిరోజు మంచినీరు అందుతుందని వారు తెలుపగా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.

### ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆకస్మిక సందర్శన

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా సందర్శించి హాజరు రిజిస్టర్ పరిశీలించారు. గైరజరైన వైద్యులపై తాకీదులు జారీ చేయాలని సూపరింటెండెంట్ రామ్మూర్తిని ఆదేశించారు. వైద్యులు సిబ్బంది సకాలంలో ఆసుపత్రికి హాజరై రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమాల్లో జిల్లా పరిషత్ సీఈఓ రామిరెడ్డి, డబ్ల్యూ ఎస్ డి ఈ శ్రీనివాస్, తహసిల్దాల్ విజయసాగర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## గొర్రెకుంట బెల్ ఇండస్ట్రీ స్వీట్స్, కారా మిక్చర్ తయారీ కేంద్రంపై ఫుడ్ సేఫ్టీ టాస్కోర్స్ బృందం ఆకస్మిక దాడులు

వరంగల్ ( వాయిస్ టుడే ) మే 06 : తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ ఆదేశాల మేర తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్, జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి.జ్యోతిర్మయి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఫుడ్ ఇన్స్పెక్టర్స్ రోహిత్ రెడ్డి ,స్వాతి, శ్రీశికలతో కూడిన బృందం వరంగల్ జిల్లా గొర్రెకుంట లోని శ్రీ భవాని స్వీట్స్ మరియు కారా తయారీ కేంద్రం (బెల్ బ్రాండ్) లో మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తయారీ కేంద్రం లో కారా మరియు స్వీట్స్ తయారు చేసే పరిసరాలు పూర్తిగా అపరిశుభ్రంగా ఉండడం, ఫుడ్ హ్యాండ్లర్స్ సరైన పరిశుభ్రతను పాటించకపోవడం, హెయిర్ క్యాప్స్ మరియు హ్యాండ్ గ్లౌజ్ ఉపయోగించకపోవడం, తుప్పు పట్టిన యంత్రాలను ఆహార పదార్థాల తయారీకి ఉపయోగించడం, గోడలు మరియు పైకప్పులో కూడిన బూజు పట్టి ఉండడం, కాలం చెల్లిన బిస్కెట్స్ మరియు ఇతర కన్ఫెక్షనరీ పదార్థాలు, శనగపప్పు లాంటివి గుర్తించడం

పై ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్ అయిన వి. జ్యోతిర్మయి తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేస్తూ,అప్పటికప్పుడే సుమారు రెండు లక్షలు నలభై వేల రూపాయల విలువగల1800 కిలోల కాలం చెల్లిన శనగపప్పు, సుమారు లక్షల 50 వేల రూపాయల విలువ గల లేబుల్ డిఫెక్ట్స్ కలిగినటువంటి ఇతర కన్ఫెక్షనరీ ప్రజల ఆరోగ్యానికి భంగం కలగకూడదని వాటిని ఎఫ్ ఎస్ ఎస్ 2006,చట్టం ప్రకారం సీజ్ చేసి నోటీసులు జారీ చేయడం జరిగింది మరియు అనుమానిత శాంపిలను సేకరించి హైదరాబాద్లో గల ల్యాబ్ కి పంపడం నివేదిక ఆధారంగా కల్తీ అనే నిర్ధారణ అయితే వారిపై చట్టరీత్య చర్యలు ఉంటాయని తెలిపారు.

ఈ రకమైన ప్రజారోగ్యంతో చెలగాటమాడే ఆహార తయారీదారులు మరియు ఆహారం అమ్మేవారు ఆహార పరిరక్షణ ప్రమాణాలను పాటించి, ఫుడ్ సేఫ్టీ నిబంధనలకు అనుగుణంగా ఆహారాన్ని ప్రజలకు విక్రయించాలని హెచ్చరిస్తూ లేనియెడల చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తూ అవసరమైతే సంబంధిత శాఖ సహాయంతో సీజ్ కూడా చేస్తామని హెచ్చరించడం జరిగింది. ఆహారాన్ని తయారుచేసి, నిలువ చేసి,రవాణా చేసి ప్రజలకు అమ్మే వ్యాపారస్తులు కల్తీల పట్ల అవగాహన పెంచుకోవాలని, ప్రజలకు స్వచ్ఛమైన శుచి, శుభ్రత గల ఆహార పదార్థాలను మరియు ఆహార వ్యాపారులు సరైన బాధ్యతతో వ్యవహరించాలని, సురక్షితమైన కల్తీ లేని ఆహారాన్ని ప్రజలకు అందించవలసిందిగా వ్యాపారస్తులను టాస్క్ ఫోర్స్ టీం హెడ్ వి. జ్యోతిర్మయి సూచించారు. ఈ నిబంధనలు పాటించని యెడల చట్ట ప్రకారం శిక్షకు గురి కాబడతారని ఈ సందర్భంగా ఆమె హెచ్చరించడం జరిగింది. ఈ టాస్క్ ఫోర్స్ దాడులలో అధికారులతో పాటు పలువురు సిబ్బంది పాల్గొనడం జరిగింది.



## లక్ష్మీపురం కూరగాయల మార్కెట్ వర్తక కమిటీ కీ నూతన కార్యవర్గం

వరంగల్ ( వాయిస్ టుడే ) మే 06 : లక్ష్మి పురం కూరగాయల మార్కెట్ వర్తక కమిటీ సమావేశం మంగళవారం స్టేషన్ రోడ్ లోని శరణ్య హెూటల్ లో సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. మార్కెట్ వ్యాపారస్తుడు స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్ అధ్యక్షతన మార్కెట్ పెద్దలు సోలా శ్రీను, కర్ర నాగేశ్వరరావు సమక్షంలో నూతన కమిటీ నీ ఎన్నుకోవడం కావడం జరిగింది. మార్కెట్ సంబంధించి కమిషన్ వ్యాపారస్తులు మినీ హెూల్ సేల్ వ్యాపారులు 158 కాంప్లెక్స్ వ్యాపారులు చిల్లర వ్యాపారస్తుల అందరి సూచనల మేరకు ఎన్నుకోవడం జరిగింది.

ఈ ఎన్నికల్లో అధ్యక్ష పదవి కొరకు జారతి శ్రీనివాస్ కర్ర వెంకటేశ్వర్లు, బేతి అశోక్ లు పోటీ పడగా జారతి శ్రీనివాసులు ను అధ్యక్షులు గా ఏకగ్రీవంగా అధ్యక్షునిగా ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా ప్రధాన కార్యదర్శిగా గులాంసర్వర్ మున్నా,కోశాధికారిగా మల్లూరి బాబురావులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కమిటీ సభ్యులను రెండు రోజుల్లో ఎన్నుక చేసుకొని మార్కెట్ అభివృద్ధిలో అందరిని కలుపుకుని ముందుకు పోతామని అన్నారు.

ఈ యొక్క కార్యక్రమాన్ని తన భుజస్కందాల పైన వేసుకొని కమిటీ ఏర్పాటుకు సహాయ సహకారాలు అందజేసిన కార్పొరేటర్ చింతాకు అనిల్ కుమార్ ను ఈ సందర్భంగా కమిటీ సభ్యులు, వర్తకులు అభినందించారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మార్కెట్ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించాలని అన్ని వర్గాలను కలుపుకొని పోయే విధంగా ఉండాలని ఎన్నో సమస్యలతో సతమతమవుతున్న మార్కెట్ ను వృద్ధి చేయాలని వర్తక, వ్యాపారస్తులు కోరుకుంటున్నారని కార్పొరేటర్ చింతాకు అనిల్ కుమార్ చెప్పారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సోంశెట్టి ప్రవీణ్, జారతి రమేష్ బాబు, చింతాకుల సునీల్, బేతి రాజు, జారతి వెంకట్, నాగరాజు, బిట్ల కృష్ణ, భక్తుల నవీన్ ,కొండా హరి, మహేష్, సురం రాజేందర్, కరుణాకర్, వ్యాపార వర్గాల అందరూ పాల్గొన్నారు




## ఏవివి స్కూల్ టాపర్స్‌ను అభినందించిన యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం

వరంగల్ ( వాయిస్ టుడే ) మే 06 : నగరం లోని ఏవివి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల పదవ తరగతి పరీక్షా ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచి 500 పైగా మార్కులు సాధించి స్కూల్ టాపర్ గా నిలిచిన మాడిశెట్టి శశాంత్ మరియు ద్వితీయ స్థానంలో నిలిచిన రేకులపెల్లి నైపుణ్య లను ఏవివి విద్యా సంస్థల కార్యదర్శి మరియు కరస్పాండెంట్ డా. చందా విజయ్ కుమార్, శాశ్వత సభ్యులు చందా శ్రీకాంత్, డా. చందా విజయ్ కుమార్ కుటుంబ సభ్యురాలు రాజేశ్వరి, ప్రిన్సిపాల్ డా. భుజేందర్ రెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ వాసుదేవులు, సంకతాల సంజీవ, పాఠశాల ఉపాధ్యాయ బృందం సంధ్యారాణి, నవీన్, భాగ్యలక్ష్మి, రమాదేవి, నిహారిక, అనూష తదితరులు స్కూల్ టాపర్స్ ను మరియు వారి తల్లిదండ్రులను అభినందించి వారు భవిష్యత్తు లో ఉన్నత స్థానంలో నిలిచి ఆదర్శవంతంగా ఉండాలని ఆకాంక్షించారు.

## దివ్యాంగుడి జీవనోపాధికి దాతలు ఆర్థిక సహాయం



వరంగల్ ( వాయిస్ టుడే ) మే 06 : దివ్యాంగుడి జీవనోపాధికై దాతలు సహకరించి అతనికి జీవనోపాధి కల్పించి మానవత్వాన్ని చూపెట్టారు బెంగళూర్ కీ చెందిన వడ్లకుంట రాఘవేంద్ర రావు కుటుంబ సభ్యుల సహాయంతో బొగ్గరపు రామకృష్ణ ఆధ్వర్యంలో వరంగల్ లోని ఎం.జీ.ఎం సెంటర్ లో జన్ను మల్లేశం అనే దివ్యాంగుడికి జీవనోపాధి కై జనరల్ స్టోర్ నడుపుకొనుటకు అవసరమైన సరుకులను ఉచితంగా ఇవ్వడం జరిగింది.

దీని ద్వారా ఆ దివ్యాంగుడు జీవనోపాధి పొందుతూ సమాజంలో ఆత్మవిశ్వాసంతో బ్రతకగలుగుతాడనీ విశ్వాసం వ్యక్తం చేశారు .దీనికి సహకరించిన బొగ్గరాపు రామకృష్ణ కి అలాగే వారికి సహకరిస్తున్న దాతలకు మా దివ్యంగుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తుమని నవ తెలంగాణ దివ్యాంగుల రాష్ట్ర అధ్యక్షుడు ఎండి అజీమ్ అన్నరు. ఇదే విధంగా భవిష్యత్తులో కూడా దివ్యాంగులకు తమ సహాయ సహకారాలు అందించాలని కోరుతూ వారికి ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకోవడం జరిగిందనీ అయన అన్నారు . ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బండి చక్రపాణి, జిల్లా అధ్యక్షులు గై సతీష్ కార్యదర్శి బత్తిని రాజు మరియు రఫీ, అశోక్ మొదలగు వారు పాల్గొన్నారు.




## కాజీపేట నూతన బస్టాండ్ నిర్మాణానికి మార్గం సుగుమం

**రైల్వే స్థలం కేటాయింపుకు సిద్ధమైన రైల్వే జీ.ఎం**

**ప్రత్యన్మయంగా స్థలం కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరిన జీ.ఎం**

**మడికొండలో ప్రత్యన్మయ భూమిని కేటాయించడానికి సిద్ధమైన రాష్ట్ర ప్రభుత్వం**

**ఫలించిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య కృషి**

కాజీపేట, వాయిస్ టుడే: దక్షిణ మధ్య రైల్వే జోన్ లో కీలకమైన కాజీపేట జంక్షన్ కు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ప్రత్యేక చొరవతో ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణానికి మార్గం సుగుమమైంది. కాజీపేట బస్టాండ్ నిర్మాణం కొరకు స్థలం కేటాయింపు విషయంలో త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ని వరంగల్ ఎం.పీ డాక్టర్ కడియం కావ్య పలుమార్లు కలసి కోరారు. ఈ మేరకు రైల్వే జీఎం కాజీపేట బస్టాండు నిర్మాణం కోసం రైల్వేల ద్వారా కేటాయించబడ్డ స్థలానికి ప్రత్యామ్నాయంగా అంతే విలువైన భూమిని కేటాయించాలన్న జీ.ఎం కోరిక మేరకు ఎం.పీ ప్రత్యేక చొరవతో రాష్ట్ర ప్రభుత్వం మడికొండలోని ప్రభుత్వ భూమిని కేటాయించారని ఎం.పీ వివరించారు. దీంతో కాజీపేట పట్టణ వాసుల చిరకాల వాంఛ అయినటువంటి బస్ స్టాండ్ నిర్మాణం కోసం కొద్దిరోజుల్లో శంఖుస్థాపన చేయనున్నట్టు ఎంపీ డాక్టర్ కావ్య తెలిపారు. అంతేకాకుండా కాజీపేట లోని ఫాతిమా బ్రిడ్జి నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని రైల్వే అధికారులను ఎంపీ పలుమార్లు కోరడంతో ఇప్పుడు ఆ పనులు వేగంగా కొనసాగుతున్నాయని ఎంపీ డాక్టర్ కావ్య వివరించారు.



## మామూనూర్ డివిజన్ పోలీస్ స్టేషన్లను సందర్శించిన సిపి సన్ ప్రీత్ సింగ్

వరంగల్ ( వాయిస్ టుడే ) మే 06 వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ మంగళవారం మామూనూర్ డివిజన్ పరిధిలోని మామూనూర్, ఏనుమాముల, గీసుగొండ పోలీస్ స్టేషన్లను సందర్శించారు. వరంగల్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా మామూనూర్ డివిజన్ పోలీస్ స్టేషన్లను సందర్శించిన పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, సిసి కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలను సిపి సంబంధిత స్టేషన్ ఇన్స్‌స్పెక్టర్‌ను అడిగి తెలుసుకొవడంతో పాటు, స్టేషన్ పరిధిలో అత్యధికంగా ఎలాంటి నేరాలు నమోదవుతాయి. స్టేషన్ పరిధిలో ఎన్నిసెక్టార్లు వున్నాయి, సెక్టార్‌వారిగా ఎస్.ఐలు నిర్వహిస్తున్న విధులు, వారి పరిధిలోని రౌడీ షీటర్లు, అనుమానితులు వారి ప్రస్తుత స్థితి గతులను సంబంధిత సెక్టార్ ఎస్.ఐని అయన అడిగి తెలిసుకోవడంతో పాటు, స్టేషన్‌వారిగా బ్లూకోల్ట్స్ సిబ్బంది పనితీరుతో పాటు, వారు విధులు నిర్వహించే సమయాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు పలుసూచనలు చేస్తూ ప్రతి స్టేషన్ అధికారి తప్పనిసరిగా రౌడీ ఇండ్లను సందర్శించి వారి స్థితిగతులపై ప్రత్యక్షంగా ఆరా తీయాలని, ఆర్థిక సైబర్ నేరాలకు సంబంధించి కేవలం కేసు నమోదు చేయడమే తమ బాధ్యతనే కాకుండా సైబర్ నేరాలకు సంబంధించి నేరానికి పాల్పడిన నేరస్థుల మూలాల కూడా దర్యాప్తు అధికారులు కనిపెట్టి నిందితులను అరెస్టు చేయాలని. ట్రై సిటి పరిధిలో గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాలకు సంబంధించి క్రయ విక్రయాలపై స్టేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి మత్తు పదార్థాల నియంత్రణకై నిరంతరం పనిచేయాలని. నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్ అవసరమని, ఇందుకొసం నగరంలో నిరంతం పోలీసులు పెట్రొలింగ్ నిర్వహించాలని పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు సూచించారు. పోలీస్ కమిషనర్ వెంట ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, మామూనూర్ ఏసిపి తిరుపతి ఇన్స్‌స్పెక్టర్లు రమేష్,రాఘవేందర్, మహేందర్ తో పాటు స్టేషన్ ఎస్.ఐలు పాల్గోన్నారు.



## వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం

వరంగల్ ( వాయిస్ టుడే ) మే 06 : హరిత యోగ శిబిరం ఆధ్వర్యంలో ములుగు రోడ్ లోని స్వయంకృషి వృద్ధాశ్రమంలో మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ప్రముఖ యోగ గురువు పోశాల. శ్రీనివాస్ తెలియజేశారు.

ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా యోగా శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నానని, యోగ సాధకుల కుటుంబాలలో ఏ శుభకార్యం జరిగిన ఇలాంటి అనాథ ఆశ్రమాలలో సాధకుల పూర్తి సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వన్నాల. మాధవి వెంకటేశ్వర్లు, శ్రీపాద రాము, పోశాల రజిత, రాజేష్ మరియు ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
బుధవారం, 7 మే 2025



## పారదర్శకంగా యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం , మే 6 ( వాయిస్ టుడే ): రాజీవ్ యువ వికాసం పథకం క్రింద లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాజీవ్ యువ వికాసంపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు

ప్రతి మండలంలో ఎస్సి, ఎస్టీ, బీసి, మైనారిటీ, ఈబీసీ వర్గాల క్రింద రాజీవ్ యువ వికాసం క్రింద ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, ఎన్ని ధృవీకరణ చేశాం, అర్హుల ఎంపికకు తీసుకున్న చర్యల గురించి కలెక్టర్ మండలాల వారీగా అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల ధృవీకరణ 90 శాతం పైగా పూర్తయిందని అన్నారు. తుది లబ్ధిదారుల జాబితా ప్రతి విభాగంలో తయారు చేయాల్సి ఉంటుందని, బ్యాంకర్ల చేత లింకేజి రుణాలు మంజూరు చేసుకొని, జూన్ 2 నుంచి యూనిట్ల గ్రౌండింగ్ పై శ్రద్ధ పెట్టాల్సి ఉంటుందని అన్నారు.

యువ వికాసం పథకం లబ్ధిదారుల జాబితా ఎంపిక పూర్తి పారదర్శకంగా జరగాలని, ఎటువంటి ఒత్తిడులకు తావు ఇవ్వడానికి వీలు లేదని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రాధాన్యత క్రమంలో న్యాయంగా ఉన్న అర్హుల జాబితాను ఎంపిక చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతి మండలంలో వివిధ విభాగాలకు కేటాయించిన యూనిట్ల లక్ష్యం మేరకు 1:2 నిష్పత్తిలో లబ్ధిదారుల జాబితా తయారు చేయాలని అన్నారు. యువ వికాసం పథకం ద్వారా ప్రజల జీవితాల్లో మంచి మార్పు సాధ్యమవుతుందని, దీనిని దృష్టిలో ఉంచుకొని అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని అన్నారు. యువ వికాసం దరఖాస్తుదారులలో లబ్ధిదారుల ఎంపిక సమయంలో దివ్యాంగులకు, మహిళలకు, అతి పేదలకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. నాణ్యతతో కూడిన 1:2 నిష్పత్తి జాబితా త్వరితగతిన సమర్పించాలని, ప్రభుత్వం నుంచి బీసీ ఫెడరేషన్ లకు కేటాయింపు జరగకపోతే, మన జిల్లాలో ఉన్న జనాభా లెక్కల ఆధారంగా కేటాయింపు చేసి ప్రతిపాదనలు అందించాలని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, డిఇఓ సత్యనారాయణ, మండల ప్రత్యేక అధికారులు, సంబంధిత జిల్లా అధికారులు, కల్లూరు ఆర్డీవో రాజేందర్, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మునిసిపల్ కమీషనర్లు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ నైట్ రహిత దినోత్సవం




ఖమ్మం, మే 6 ( వాయిస్ టుడే ) ఆహార%శీ% మితంగా తింటే అమృతం అమితంగా తింటేనే అనర్థం అందుకే మోతాదులో తీసుకోండి "అంతర్జాతీయ డైట్ రహిత దినోత్సవం"లి అంతర్జాతీయ డైట్ రహిత దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మే 6న ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు. డైట్ సంస్కృతిని సవాలు చేయడం, ఆహారంతో ఆరోగ్యకరమైన సంబంధాలను ప్రోత్సహించడం మరియు వాణిజ్య డైట్‌ల భద్రత మరియు సామర్థ్యం గురించి ప్రశ్నలు లేవనెత్తడం ఈ రోజు యొక్క ముఖ్య ఉద్దేశ్యం.

బరువు తగ్గడానికి ప్రయత్నించకుండా ఒక రోజు గడపమని ప్రజలను ప్రోత్సహించడం కూడా ఈ దినోత్సవం యొక్క లక్ష్యం. శరీర ఆకారం మరియు పరిమాణంతో సంబంధం లేకుండా అందరూ తమను తాము అంగీకరించాలని ఇది నొక్కి చెబుతుంది.

బ్రిటీష్ స్త్రీవాది మేరీ ఎవాన్స్ యంగ్ 1992లో ఈ దినోత్సవాన్ని ప్రారంభించారు. ఆమె స్వయంగా అనోరెక్సియాతో బాధపడటం మరియు తన శరీరాన్ని అంగీకరించడంలో ఎదుర్కొన్న కష్టాల నుండి ప్రేరణ పొందింది.

**అంతర్జాతీయ డైట్ రహిత దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశాలు:**

డైట్ సంస్కృతిని సవాలు చేయడం: సమాజం విధించే అవాస్తవిక శరీర ప్రమాణాలను ప్రశ్నించడం.

ఆహారంతో ఆరోగ్యకరమైన సంబంధాలను ప్రోత్సహించడం: ఆహారాన్ని ఆనందించడం మరియు అతిగా తినకుండా ఉండటం నేర్చుకోవడం.

వాణిజ్య డైట్‌ల గురించి అవగాహన పెంచడం: అనేక డైట్‌ల యొక్క దుష్ప్రభావాలు మరియు అసమర్థత గురించి ప్రజలకు తెలియజేయడం.

శరీర సానుకూలతను ప్రోత్సహించడం: ప్రతి ఒక్కరూ వారి శరీరాన్ని దాని సహజ స్థితిలో అంగీకరించడం మరియు ప్రేమించడం.

బరువు వివక్షను అంతం చేయడం: బరువు ఆధారంగా ప్రజలను వేరుచేయడం లేదా అవమానించడం తప్పు అని తెలియజేయడం.

ఈ రోజున, ప్రజలు తమకు ఇష్టమైన ఆహారాన్ని ఆస్వాదిస్తారు, తమ శరీరాలను అభినందిస్తారు మరియు డైట్ గురించిన ఆలోచనలను పక్కన పెడతారు. ఇది స్వీయ-ప్రేమను మరియు శరీరాన్ని అంగీకరించడాన్ని ప్రోత్సహించే ఒక ముఖ్యమైన రోజు.




## ముదిగొండలో క్షేత్ర స్థాయిలో పర్యటించిన ఏడీఏ విజయ చంద్ర

ముదిగొండ మండలం మే 6 వాయిస్ టుడే : ముదిగొండ మండల పరిధిలోని మాధాపురం, చిరుమర్రి, వనం వారి కిష్టాపురం పమ్మి రైతు వేదికలలో క్షేత్ర స్థాయిలో పర్యటించిన ఏడీఏ విజయ చంద్ర అనంతరం రైతులతో సంభాషించారు రైతు గుర్తింపు కార్డు నమోదు కార్యక్రమం మరియు రైతుల నమోదు గురించి, నకిలీ విత్తనాలు, వేసవిలో లోతుగా నేల దున్నడం, నాణ్యమైన విత్తనాలను ఎలా కొనుగోలు చేయాలి భూసార పరీక్ష యొక్క ప్రాముఖ్యత, ఎరువుల వాడకం తగ్గింపు, పచ్చి ఎరువు ప్రాముఖ్యత మరియు దాని ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించారు. మేడేపెల్లిలోని వరి కొనుగోలు కేంద్రాలను కూడా సందర్శించారు, మండల వ్యవసాయ శాఖ అధికారి వేణు యాదవ్, ఆయా గ్రామాల ఏఈఓ లు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పాకిస్తానీయులను బహిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్, పోలీస్ కమీషనర్ లకు వినతి పత్రం సమర్పణ

### పాల్గొన్న బీజేపీ నాయకులు



ఉమ్మడి వరంగల్, వాయిస్ టుడే: ఇటీవల జమ్మూ కాశ్మీర్ లో జరిగిన ఉగ్రవాదుల దాడి అనంతరం జరిగిన పరిణామాల నేపథ్యంలో పాకిస్థాన్ దేశస్థులను మన దేశం నుండి వెళ్ళిపోవాలన్న కేంద్ర ప్రభుత్వం ఆదేశాలను ఆ యొక్క ఉత్తర్వులను కచ్చితంగా పట్టించాలని, అదే విధంగా జిల్లాలో బంగ్లాదేశ్ నుండి వచ్చి అక్రమంగా నివసిస్తున్న రోహింగ్యాలను, ఇతర విదేశీ పౌరులను గుర్తించి వెంటనే వారిని వారి వారి స్వదేశానికి తిరిగి పంపించే విధంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తు మంగళవారం బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మరియు వరంగల్ పోలీస్ కమిషనర్ సంప్రీత్ సింగ్ లను బిజెపి నాయకులు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు పాకిస్తాన్ మద్దతుతో ఆశ్రయం పొందిన ఉగ్రవాదులు 2025 ఏప్రిల్ 22న కాశ్మీర్ లోని పహల్గామ్ ప్రాంతంలో క్రూరమైన దాడికి పాల్పడటంతో 26 మంది అమాయక పౌరుల ప్రాణాలను బలిగొన్న విషయాన్నిమనందరికీ తెలిసిందేనని ఈ దారుణ ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందన్నారు. %×ూ×%, పాకిస్తాన్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ మరియు అక్కడి సైన్యం ఆదేశాల మేరకు ఈ క్రూరమైన దాడి ప్రణాళికాబద్ధంగా జరిగిందని మండిపడ్డారు. ఈ హేయమైన చర్యతో దేశ ప్రజల్లో తీవ్ర ఆవేదన వ్యక్తమవుతోందని, అంతేకాకుండా ఈ సంఘటన నేపథ్యంలో పాకిస్తాన్ చర్యలకు వ్యతిరేకంగా అనేక దేశాలు భారత్ కు మద్దతుగా నిలుస్తున్నాయన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే శక్తులపై మునుపెన్నడూ లేని విధంగా కఠినమైన చర్యలు తీసుకోవాలని సంకల్పించారు. ఈ చర్యల ద్వారా ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే సంస్థలు లేదా దేశాలు తప్పించుకోలేవని స్పష్టం చేశారు. ఈ సంకల్పాన్ని నెరవేర్చేందుకు ప్రధాన మంత్రి భారత రక్షణ దళాలకు స్వేచ్ఛనిచ్చారని, భారత రక్షణ దళాల ప్రతిష్ఠాత్మక కృషి ఈ చర్యను విజయవంతంగా సాధించడంలో కీలకంగా ఉంటుందని విశ్వసిస్తున్నామన్నారు.

ఏప్రిల్ 25వ తేదీన కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఉత్తర్వులలో 25022/28/2025-%ఖీ.×%5, మరియు ఫారినర్స్ యాక్ట్, 1946లోని సెక్షన్ 3(1) ప్రకారం పొందిన అధికారాలను ఉపయోగించి, పాకిస్తానీ దీర్ఘకాల పౌరులకు వీసా సేవలను నిలిపివేయాలని నిర్ణయించబడిందన్నారు. అందులో భాగంగా హనుమకొండ జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న చెల్లుబాటు అయ్యే పత్రాలు లేని, గడువు ముగిసిన వీసాలు కలిగి ఉన్న లేదా వీసాలు సస్పెండ్ చేయబడిన పాకిస్తానీ జాతీయులందరినీ వెంటనే గుర్తించాలని డిమాండ్ చేస్తున్నాం అని, ఇది జాతీయ భద్రతకు సంబంధించి అత్యంత కీలకమైన మరియు తీవ్రమైన అంశం కావున, అటువంటి వ్యక్తుల వివరాలను ఆలస్యం చేయకుండా జాబితా తాయారు చేసి, అవసరమైన విధంగా, వెంటనే చట్టపరమైన చర్యలను తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇది చాలా సున్నితమైన అంశం అని కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా, స్థానిక పరిపాలన శాఖ వేగంగా, తగిన నిర్ణయాలు తీసుకుంటూ చర్యలు తీసుకుంటుందని మేము విశ్వసిస్తున్నాం అని, ఇది ప్రజల్లో నమ్మకాన్ని పెంచుతుంది మరియు భద్రతా సమస్యలను ముందే గుర్తించి సమర్థంగా పరిష్కరించడంలో సహాయపడతుందని ఆశిస్తున్నాం అని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుజ్జ సత్యనారాయణ రావు, దొంతి దేవేందర్ రెడ్డి, జిల్లా నాయకులు ఆకుల శ్రీకాంత్ పటేల్, నర్మెట్ట శ్రీనివాస్ రావు గౌడ్, మాలోతు నాను నాయక్, గుజ్జుల మహేందర్ రెడ్డి, మత్త రాజశేఖర్ రెడ్డి, రాంబాబు, సంద్ర మధు, రత్న లక్ష్మి, కోండం రవీందర్ రెడ్డి, జన్ను మధు, రేణుకుంట్ల కళ్యాణ్, నూకల ఉషా దేవి, శ్రావణ్ కుమార్ యాదవ్, అరణ్య రెడ్డి, సంపత్ రెడ్డి, రుత్విక్, శివ తదితరులు పాల్గొన్నారు.



## వడగండ్ల వానలతో దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం చెల్లించాలి

### సీపీఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి

### అధైర్యపడొద్దు అండగా ఉంటామని మామిడి రైతు మల్లయ్యను ఓదార్చిన సీపీఐ నాయకులు

చిగురుమామిడి (వాయిస్ టుడే): మండలంలో వడగండ్ల వానలతో దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని సీపీఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని సుందరగిరి, గాగిరెడ్డిపల్లి గ్రామాలలో చెన్నవేణి మల్లయ్య అనే రైతు మామిడి తోటను, ఇందుర్తి గ్రామంలో చింతపూల నరేందర్ 15ఎకరాల వరి పంటను, సుందరగిరిలోని గంగు కుమార్ కు చెందిన ఇంటి రేకుల షెడ్డు కూలిపోయిన దాన్ని సీపీఐ మండల కార్యదర్శి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నాయకుల బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గత రెండు రోజులుగా మండలంలో ఈదురుగాలు, వడగండ్ల వానల వల్ల రైతుల పంటలు, తోటల పండ్లు, కాయలు నేలరాలిపోవడం మూలంగా అపారమైన నష్టం వాటిల్లిందని, ఎంతో కష్టపడి రైతులు పంటలను కాపాడుకుంటే అకాల వర్షం కురిసి అనేక మంది రైతులకు పంట నష్టం కలిగిందనీ, వరి ధాన్యం తూకం వేసి తరలించడంలో సెంటర్ నిర్వాకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, యుద్ధ ప్రాతిపదికన తరలించాలని చెప్పారు. ఈదురు గాలులకు మామిడి తోటలకు ఉన్న కాయలు, పండ్లు నేల రాలాయని దానివల్ల కూడా చాలా మంది రైతులు నష్టపోయారని, రాలిన కాయలు, పండ్లు అమ్మితే సరైన ధర లేక పెట్టిన పెట్టుబడులు కూడా రాక నష్టం జరుగుతుందని రైతులు ఆవేదన వ్యక్తంచేశారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని, ప్రభుత్వం తక్షణమే స్పందించి దెబ్బతిన్న మామిడి తోటలకు, మొక్కజొన్న కు, తడిసిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయుటకు, వ్యవసాయ అధికారులచే పంటలను, మామిడి తోటలను పరిశీలించి నష్టపరిహారం అంచనా వేసి ఎకరా మామిడి తోటకు 50వేలు, మొక్కజొన్న పంటకు 40వేలు వడ్లకు తగిన నష్టపరిహారం అందించాలని లక్ష్మారెడ్డి కోరారు. పంటల పరిశీలన కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు గూడెం లక్ష్మీ, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కాంతాల శ్రీనివాస్ రెడ్డి, సీపీఐ మండల సహాయ కార్యదర్శులు బూడిద సదాశివ, పైడిపల్లి వెంకటేష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ముద్రకోల రాజయ్య, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మండల కార్యదర్శి గోలీ బాపు రెడ్డి, సుందరగిరి, గాగిరెడ్డిపల్లె గ్రామ శాఖ కార్యదర్శులు ఎలగందుల రాజు, మంద ఎల్లయ్య, మాజీ కార్యదర్శి తాళ్ళపెల్లి చంద్రయ్య, గందె కొమురయ్య, బుర్ర రాజయ్య గౌడ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సుందరగిరిలో పిడుగుపాటుకు ఆవు మృతి

### బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలంటున్న తోటి రైతులు..



చిగురుమామిడి (వాయిస్ టుడే): కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామస్తుడు జీల రాజు అనే యువ రైతుకు చెందిన ఆవుపై సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షంలో పిడుగు పడి మృతిచెందినట్లు బాధిత రైతు కుటుంబ సభ్యులు రోదిస్తూ తెలిపారు. ఈ సందర్భంగా రైతు రాజు మాట్లాడుతూ వ్యవసాయ పొలం వద్ద గల గుడిసెలో కట్టేసిన దాదాపు 50వేల రూపాయల విలువ చేసే ఆవుపై పిడుగు పడి మృతి చెందిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమను ఆర్థికంగా ఆదుకోవాలని రాజు కోరుతున్నాడు. ఆవు మృతి చెందిన విషయాన్ని పశు వైద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి, గ్రామపంచాయతీ కార్యదర్శి సంపత్ దృష్టికి తీసుకువెళ్లినట్లు రాజు పేర్కొన్నారు. అధైర్యపడోద్దని ప్రభుత్వం తరపున ఆదుకునేలా చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇచ్చినట్లు పేర్కొన్నాడు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు - అన్నదాతలకు అవగాహన కార్యక్రమం



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి మే 6 : రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం.ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రైతులకు వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని పరిశోధన ఫలితాలను క్షేత్రస్థాయిలో రైతులకు వ్యవసాయ విజ్ఞానాన్ని అందించాలనే సదుద్దేశంతో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు ఈ నెల ఐదో తేదీ నుండి జూన్ నెల 13వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. దీనిలో భాగంగా నేడు మే 6వ తేదీన రైతు వేదిక విలాసాగర్ గ్రామంలో నిర్వహించడం జరిగినది.

డా.అరుణ్ బాబు మాట్లాడుతూ: సాగునీటిని ఆదా చేయడంపై వరిలో తడి పొడి విధానంతో నాటి యాజమాన్యం చేసినట్లయితే 15-30%నీటిని ఆదా చేయొచ్చని, మొక్కజొన్నలో జంట సాళ్ళు పద్ధతిలో డ్రిప్ ద్వారా సాగు చేయాలని, బిందు (డ్రిప్) మరియు తుంపర్ల సేద్యం ద్వారా మొక్కలకు నీటిని అందిస్తే నీటి వినియోగ సామర్థ్యం 85-90% పెంచవచ్చని, చేనులో వాలు ఉన్న వైపు నీటి కుంటల నిర్మాణం ద్వారా, మల్చింగ్ మొదలగు పద్ధతులు ద్వారా నీటిని ఆదా చేయవచ్చని తెలిపారు.

పంట మార్పిడి చేసి విభిన్న మార్కెట్ అవకాశాలు పొందడం, ఆహార భద్రత పెంపొందించడం, తెగుళ్ల తీవ్రత తగ్గించడం, వానాకాలం, యాసంగి కాలాల్లో వేర్వేరు పంటలు సాగు చేయడం, మిశ్రమ పంటలు పండించడం మొదలగునవి పాటించాలని రైతులకు సూచించారు.

డా.మాధవి మాట్లాడుతూ: రసాయన ఎరువులను, పురుగు మందులను సిఫారసు చేసిన మోతాదులో మాత్రమే వాడాలని, జీవ నియంత్రణ పద్ధతులు, సమగ్ర సస్యరక్షణ పద్ధతులు అనుసరించాలని, మట్టి నమూనా పరీక్ష చేయించుకోవాలని సూచించారు. వ్యవసాయ నిమిత్తం కొనుగోలు చేసిన విత్తనాలు, రసాయన ఎరువులు, మందులకి సంబంధించిన రశీదులు భద్రపరచుకోవాలని సూచించారు. హెచ్. ఓ లోకేష్ మాట్లాడుతూ: పంట మార్పిడిలో భాగంగా ఆయిల్ పామ్ పంట సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తుందని, రైతులు సద్వినియోగ పరచుకోవాలని సూచించారు. ఏ.డి.ఏ రామారావు మాట్లాడుతూ: తక్కువ యూరియా వాడి సాగు ఖర్చు తగ్గించుకోవాలని,అవసరం మేర రసాయనాలను వాడి నేల ఆరోగ్యాన్ని కాపాడాలని, చెట్లని పెంచి పర్యావరణాన్ని కాపాడాలని రైతులను కోరారు.

ఈ కార్యక్రమానికి బాబు జగజ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల, జిల్లెల్ల నుండి డా.అరుణ్ బాబు, డా.మాధవి, వేములవాడ డివిజన్ సహయ వ్యవసాయ సంచాలకులు రామారావు, సెస్ డైరెక్టర్ కొట్టేపల్లి సుధాకర్,మండల వ్యవసాయ అధికారిని కె.ప్రణీత,ఉద్యానవన అధికారి లోకేష్,వ్యవసాయ విస్తీర్ణ అధికారి రజిత, రైతులు పాల్గొన్నారు.



## మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి మే 6 : మద్యం తాగి వాహనాలు నడిపితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ప్రొఫెషనరీ ఎస్సై అనిల్ కుమార్ అన్నారు. బోయినపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద పోలీసులు వాహనా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొబేషనరీఎస్సై అనిల్ కుమార్ మాట్లాడుతూ వాహనదారులు తాగి వాహనాలు నడపకూడదని వాహనాలకు తగిన పత్రాలు వెంట ఉంచుకోవాలని హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని వాహనదాలకు సూచించారు.ఎవరైనా తాగి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు